Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 223 విశాఖపట్నం, 18 జూన్ 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖ పోర్టు పనితీరును అభినందించిన బీజేపీ సీనియర్ నేత జీవీఎల్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటీవల కాలంలో భారీ స్థాయిలో పనితీరు మెరుగుదల కనపరచిన విశాఖ పోర్ట్ అథారిటీ (వీపీఏ) ప్రపంచ ర్యాంకింగ్ లో అగ్రస్థానానికి చేరుకుంది.

2023 సంవత్సరానికి తాజా గ్లోబల్ ర్యాంకింగ్స్ లో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఎ) 62.29 ఇండెక్స్ పాయింట్లతో 20 వ స్థానాన్ని, మరియు కంటైనర్ పోర్ట్ పనితీరు సూచికలో 19వ స్థానాన్ని పొందడం పోర్టు యొక్క అద్భుతమైన పనితీరుకు నిదర్శనం.

ఒక సంవత్సరంలోనే 102 స్థానాలు ఎగబాకి ప్రస్తుత స్థానానికి చేరుకోవడం నౌకాశ్రయం యొక్క గణనీయమైన పురోగతి మరియు అభివృద్ధిని స్పష్టంగా తెలియచేస్తుంది అని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వశాఖ తన ఎక్స్ పోస్ట్ పేర్కొనడం జరిగింది.

సముద్ర వ్యాపారంలో ఒక ముఖ్యమైన ప్రమాణంగా భావించే సూచిక అయిన నౌకలు రేవులో ఉండే కాలాన్ని బట్టి ప్రపంచవ్యాప్తంగా కంటైనర్ నౌకాశ్రయాల సామర్థ్యాన్ని కంటైనర్ పోర్ట్ పనితీరు సూచిక కొలుస్తుంది.

దేశంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న 12 ప్రధాన ఓడ రేవుల్లో ఒకటైన విశాఖ పోర్టు అథారిటీ అత్యుత్తమ పనితీరును గుర్తించడం విశాఖకు గర్వకారణమనీ, కీలకమైన పనితీరు ద్వారా గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో గణనీయమైన మెరుగుదల చూపించదానికి కారణమైన చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తుకు, తక్కువ కాలంలోనే ఇంతటి అద్భుతమైన పనితీరు కనబరిచిన పోర్టు అధికారులందరికీ హృదయపూర్వక అభినందనలు' అని బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు.

అంతకుముందు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఎ) 2024 మేలో 221 నౌకల నుండి 85.82 లక్షల మెట్రిక్ టన్నుల సరుకును నమోదు చేయగా, ఈ ఏడాది మార్చిలోనే మునుపటి గరిష్ట పరిమాణం 76.23 లక్షల మెట్రిక్ టన్నులను అధిగమించడం జరిగిందనీ, 2023 నుంచి విశాఖ పోర్టు పనితీరు, ట్రాఫిక్ పరిమాణాల్లో స్థిరమైన మెరుగుదల కనిపించిందని, ఇది పోర్టు మరియు విశాఖ భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని జీవీఎల్ నరసింహారావు అన్నారు.

## గంజాయి అక్రమ రవాణా నివారణకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం. గత ప్రభుత్వ హయంలో విశాఖలో విచ్చలవిడిగా గంజాయి వ్యాపారం, తరలింపు. రాష్ట్రంలో, విశాఖలో హింసకు ప్రధాన కారణం గంజాయి. కర్రీ లీఫ్స్ పేరుతో ఆన్లైన్ ఫ్లాట్ ఫారంలో విక్రయాలు జరపటం విచారకరం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, విధానాల వల్ల 1,230 మంది గంజాయి కేసుల్లో ఇరుక్కున్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చారు. ఒక్క రివ్యూ కూడా పెట్టకపోవడం వెనుక ఉద్దేశాలు ఏమిటో అర్థం కావటం లేదు. పోలీసులకు కనీస వసతులు కల్పించలేదు.. అకాడమి ఏర్పాటుకు దృష్టి సారించలేదు. రాష్ట్ర రాజధాని అని చెప్పి విశాఖను గంజాయి, డ్రగ్స్ కి రాజధాని చేశారు. గంజాయిని అరికట్టడంలో జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలి. గంజాయి కేసుల్లో ఉన్న వారికి రాజకీయ సిఫార్సులు ఇవ్వబోం.. క్షమించే పరిస్థితి లేదు. టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారిస్తాం.. ఈ క్రమంలో చెక్ పోస్టులు పెంచుతున్నాం. విశాఖ నగరంలో 1700 సిసి కెమేరాల్లో సగానికి పైగా

(మిగతా 2లో)

## రెండు రైళ్లు ఢీ.. గాల్లోకి లేచిన బోగీ



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని దార్జిలింగ్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకే ట్రాక్ పైకి వచ్చిన రెండు రైళ్లు ఢీ కొనడంతో ఓ బోగీ గాల్లోకి లేచింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా.. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు.

అస్సాంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు బయల్దేరిన కాంచన్‌జంఘా ఎక్స్‌ప్రెస్ మధ్యలో న్యూజల్‌పాయ్‌గుడి వద్ద ఆగింది. అక్కడి నుంచి బయల్దేరిన కాసేప టికే రంగపాని స్టేషన్ సమీపంలో వెనక నుంచి ఓ గూడ్స్ రైలు దీన్ని బలంగా ఢీకొట్టింది.

ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోగా.. ఎక్స్‌ప్రెస్ రైలు రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఓ బోగీ గాల్లోకి లేవడం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది. సమాచార మందుకున్న రైల్వే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై దార్జిలింగ్ అదనపు ఎస్పీ మాట్లాడారు. పరిస్థితి

(మిగతా 2లో)

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు



పోలవరం: ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరి ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. పోలవరం ప్రాజెక్టు వద్దకు వస్తూ హెలికాప్టర్ నుంచి స్పిల్‌వే సహా వివిధ ప్రాంతాలను ఆయన వీక్షించారు. ప్రాజెక్టు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథితో పాటు ఎమ్మెల్యేలు, తెదేపా ముఖ్య నేతలు ఆయనకు స్వాగతం పలికారు.

అనంతరం ప్రాజెక్టు వద్దకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వారితో

(మిగతా 2లో)

## రుషికొండ భవనాలపై దుష్ప్రచారం వద్దు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రుషికొండపై నిర్మించిన భవనాల విషయంలో ప్రభుత్వ ప్రతినిధులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన ఎండాడ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రుషికొండపై ప్రభుత్వ అవసరాల కోసం ఆయా భవనాలను నిర్మించామని, అయితే ఈ భవనాలు వైసీపీ నాయకులకు చెందినవని, వారి సొంతానికి నిర్మించుకున్నారంటూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రుషికొండపై గడిచిన మూడు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, అక్కడ నిర్మాణాలు సాగకుండా పర్యావరణం పేరుతో కోర్టులకు ఎక్కారని అమర్నాథ్ అన్నారు. ఈ నిర్మాణాలకు ముందు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కూడిన కమిటీని వేసామని ఆ కమిటీ ఇచ్చిన సూచనలు మేరకే ముందుకు సాగామని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న విశాఖ నగరానికి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు వచ్చినప్పుడు వారికి సరైన విడిది సౌకర్యం లేదని దీనిని దృష్టిలో పెట్టుకుని సదరు భవనాలను నిర్మించామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని, ఈసారి అధికారంలోకి వస్తే ఇక్కడ నుంచే పరిపాలన సాగించాలన్న ఆలోచన కూడా చేశారని అమర్నాథ్ వివరించారు. అయితే రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం ఈ భవనాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలన్న ఆలోచన చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. రుషికొండ భవనాల పేరుతో జగన్మోహన్ రెడ్డి మీద పార్టీ మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రుషికొండపై నిర్మించిన భవనాలు వీఐపీలు, వివిఐపీలకు కేటాయించే అవకాశం ఉన్నందున, భద్రతను దృష్టిలో పెట్టుకుని, ఇప్పటివరకు ఆ భవనాలను బహిర్గతం చేయలేదని, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ విషయాన్ని పట్టించుకోకుండా వీటిని బహిర్గతం చేశారని అమర్నాథ్ అన్నారు. పర్యాటక శాఖకు సంబంధించిన ఈ భవనాలను ప్రస్తుత ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటే

(మిగతా 2లో)

## కింగ్‌జార్జి ఆసుపత్రిని సందర్శించిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్రలో అత్యధిక మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విభాగాధిపతులు, వైద్యులు కృషి చేయాలని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జునతో కలిసి కేజిహెచ్ విభాగాధిపతులు, వైద్యులతో పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కెజిహెచ్ కు వచ్చే రోగులు చాల నిరుపేదలని అత్యవసర సమయాలలో సాధ్యమైనంతగా మంచి వైద్యం అందించి వారికి సహాయం చేయాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సంతృప్త స్థాయిలో వైద్య సేవలు అందించి

(మిగతా 2లో)

## ఉమర్ ఆలీషా రూరల్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, (పిఠాపురం) హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో 5కె రన్



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ఉమర్ ఆలీషా రూరల్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, (పిఠాపురం) హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురష్కరించుకుని నెక్లెస్ రోడ్డులో గల సంజీవయా పార్క్ వద్ద 5కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ 5కె రన్‌ను ట్రస్ట్ ఛైర్మన్ డా. ఉమర్ ఆలీషా జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది చిన్నపిల్లలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ డా. ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఈ 5కె రన్ ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవడము మరియు మన ఆరోగ్యాన్ని సమక్షించుకోవడము అనే అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించడం జరగింది అన్నారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలను, కాలుష్యాన్ని అరికట్టడానికి మొక్కలు నాటడము ఒక్కటే ప్రత్యామ్నాయమని, మనము ఆరోగ్యంగా ఉంటే అన్ని కార్యక్రమాలను సక్రమంగా, ఆనందంగా చేసుకోగలమని, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతీ రోజు కొంత సమయాన్ని ధ్యానము, ఆధ్యాత్మిక చింతనకు కేటాయిస్తూ, శారీరక ఆరోగ్యానికి వ్యాయామం చేస్తూ మన పరిశాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణాన్ని కాపాడటానికి కృషిచేస్తే మానవ మనుగడ సుఖవంతమవుతుంది అని అన్నారు.

ప్రోగ్రామ్ కన్వీనర్ కె. సూర్యలత మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రజలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగిస్తూ 5కె రన్ నిర్వహిస్తున్నామని ఉభయ తెలుగు రాష్ట్రాలలో 2 లక్షలకు పైగా మొక్కలు నాటడం జరిగిందని అని అన్నారు.

ఈ సందర్భంగా అక్కడకు వచ్చినటువంటి ప్రజలకు ఉచితంగా మొక్కలు, విత్తన బంతులను పంపిణీచేసారు. చిన్నారులు నృత్య ప్రదర్శన, నుక్కడ్ నాటక్ మరియు చిన్నారులచే ప్రసంగాల ద్వారా పరివరణాన్ని పరిరక్షించాలి అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 5కె రన్లో విజేతలకు బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రము, మెడల్ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎన్. రాజు, వరహాలబాబు, కె. స్వర్ణలత, డా. రామ్ గోపాల్ వర్మ ఇతర ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూమ్ మంత్రిని సన్మానించిన ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గౌరవ హెూమ్ మంత్రివర్యులు వంగలపూడి అనితని కలిసి అభినందించిన గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి కుంచె, జిల్లా ప్రెసిడెంట్ యజ్జల విజయ కుమార్, రెసిడెన్షియల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ నిర్మల , పిడి డుమా సందీప్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ముక్కల రాజేంద్ర(DEE ఇరిగేషన్,) యమ్మల రాజు (Excise CI), పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్ రమణ, తహసీల్దార్ అంబేద్కర్, రమణ మూర్తి (QC DEE,), బాత రాజేష్(ADE Electrucal), తలే రమణ, (DEE PR), Y.పోలీన(DEE PR), జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ప్రభాకర్, M. రత్నకుమార్ (DEE, PR) పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### గంజాయి అక్రమ రవాణా నివారణకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్

పని చేయకపోవటం విడ్డూరం. మూడు నెలల్లో ప్రక్షాళన చర్యలు చేపడతాం.. గంజాయిని అరికడతం. డి అడిక్షన్ కేంద్రాల సంఖ్యను పెంచుతాం, యువతకు, గిరిజనులకు అవరెనేస్ కార్యక్రమాలు పెడతాం. ఈవ్ టీజింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

గంజాయిని అరికట్టడం ద్వారా నేరాలను అదుపు చేస్తాం. పోలీస్ సేవలను గుర్తిస్తాం.. గౌరవిస్తాం. డ్రోన్లను ఉపయోగించి గంజాయి తోటలను గుర్తించి తుది చర్యలు చేపడతాం. ఒడిషా ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తాం.. హోం మినిస్టర్ గా లేఖ రాస్తాను. రాత్రి పూట విశాఖ నగరంలో గుంపులు, గుంపులుగా ఉండే వారిపై దృష్టి. గంజాయి విషయంలో పోలీసులకు సహకరించి సమాచారం అందించిన వారికి ప్రైజ్ మనీ ఇస్తాం. గంజాయి నియంత్రణకు, మహిళా రక్షణకు, భూ దోపిడీ నిలుపుదలకు ప్రత్యేక చర్యలు. గంజాయి పంట పండించే వారిపై, ప్రోత్సహించే వారిపై ప్రత్యేక దృష్టి. దిశ మహిళా పోలీస్ స్టేషన్ల పేర్లను మారుస్తాం.. కేవలం మహిళా పోలీస్ స్టేషన్లగానే ఉంటాయి. రాజకీయపరమైన దాడులకు మేము పాల్పడటం లేదు.. అది కృత్రిమ ప్రచారం. తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఒక టీచర్ గా పిల్లల్ని సరిదిద్దిన విధంగానే వ్యవస్థను కూడా సరిదిద్దుతాం.

### రెండు రైళ్లు ఢీ.. గాల్లోకి లేచిన బోగీ

చాలా తీవ్రంగా ఉందని తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**సిగ్నల్ దాటుకుని..**

సిగ్నల్ జంప్ కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్ రైలు పట్టించుకోకుండా వెళ్లినట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

**ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విచారం వ్యక్తంచేశారు. "ఈ విపత్కర సమయంలో నా ఆలోచలన్నీ బాధిత కుటుంబాల వెంటే ఉన్నాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు విజయవంతమవ్వాలి" అని ముర్ము ఆకాంక్షించారు. పశ్చిమబెంగాల్‌లో చోటుచేసుకున్న రైలు ప్రమాద ఘటన తీవ్ర విచారకరమని ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని ఆరా తీశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఘటనాస్థలానికి బయల్దేరినట్లు వెల్లడించారు.

ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఘటనాస్థలంలో యుద ్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు నిర్వహణ బృందాలు వెంటనే అక్కడకు చేరుకున్నాయన్నారు. అటు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీనిపై స్పందించారు. ఇది తీవ్ర దురదృష్టకర ఘటన అని విచారం వ్యక్తం చేశారు. సహాయకచర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

### కింగ్‌జార్జ్ ఆసుపత్రిని సందర్శించిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

సహకరించాలని కోరారు. ప్రతి వైద్యుడు ఆసుపత్రికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి మంచి వైద్యం అందించాలని అన్నారు. వైద్యులు కలిసికట్టుగా పనిచేసే ఆసుపత్రికి మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ కేజీహెచ్ లో సి.ఎస్.ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు . ఇంకను వివిధ దశలలో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వైద్యులందరూ సమయపాలన పాటిస్తూ పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని కోరారు.

ఈ సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. శివానందం, ఎ ఎం సి ప్రిన్సిపాల్ డా బుచ్చిరాజు , ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బి.ఎ. నాయుడు, వైద్యాధికారులు, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### రుషికొండ భవనాలపై దుష్ప్రచారం వద్దు

బాగుంటుందని అమర్నాథ్ సూచించారు.

2014-19 సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని పేరుతో వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారన్న విషయాన్ని అమర్నాథ్ గుర్తు చేశారు. హైదరాబాదులో ప్రభుత్వ ఖర్చుతో అత్యంత విలాసవంతమైన భవనాన్ని నిర్మించుకున్నారని ఆ సమయంలో అతని కుటుంబ సభ్యులను ఒక హోటల్లో ఉంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన విషయం ప్రజలందరికీ తెలుసని ఆయన అన్నారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గడచిన ఐదు సంవత్సరాల్లో అనేక మంచి పనులు చేసిందని వాటిని ప్రజలకు ఎందుకు తెలియజేయడం లేదని అధికార పక్షాన్ని ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్పోర్ట్, ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు, రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, ట్రైబల్ యూనివర్సిటీ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వాటి గురించి ఏనాడు మాట్లాడని తెలుగుదేశం నాయకులు, ఇప్పుడు ఋషికొండ భవనాలపై రాద్ధాంతం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, పార్టీ ప్రధాన కార్యదర్శి రవిరెడ్డి పాల్గొన్నారు.

## రూ.5లక్షలు పెట్టి టికెట్ కొన్నా..



దిల్లీ: ఎయిరిండియా విమాన ప్రయాణంలో పీడకలలాంటి అనుభవం ఎదురైందని ఓ ప్రయాణికుడు నెట్టింట అసహనం వ్యక్తం చేశారు. దిల్లీ నుంచి న్యూజెర్సీ వెళ్లిరావడానికి రూ.5లక్షలు పెట్టి బిజినెస్ క్లాస్ టికెట్ కొన్నా..సంస్థ అందించిన సేవలు దారుణంగా ఉన్నాయని విమర్శించారు. వినీత్ పేరిట ఎక్స్ ఖాతాలో ఈ విషయాలు వెల్లడించారు.

"దిల్లీ నుంచి చికాగో, లండన్, న్యూయార్క్‌కు నేరుగా వెళ్లేందుకు వీలు ఉండటంతో కొద్దికాలంగా ఎయిరిండియా విమానాల్లో ప్రయాణిస్తున్నాను. కానీ ఇటీవలి ప్రయాణం మాత్రం పీడకలలాంటి అనుభవాన్ని మిగిల్చింది. టేకాఫ్ తర్వాత కొద్దిసేపటికి నిద్రపోదామని చూస్తే..సీటు వంగలేదు. తర్వాత అడిగి, మరో సీటు మార్పించుకున్నాను. నిద్రలేచిన తర్వాత తిందామని చూస్తే.. వారు వడ్డించిన ఆహారం సరిగా ఉడకలేదు. అంతకుముందు ఎయిరిండియాలో ఇలాంటి అనుభవం ఎదురుకాలేదు. పండ్లు తాజాగా లేవు. అంతా వాటిని తిరిగి ఇచ్చేశారు. టీవీ స్క్రీన్లు పనిచేయలేదు. చివరకు నా లగేజీకూడా దెబ్బతిన్నది" అంటూ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ చిత్రాలను షేర్ చేశారు. మరో ఘటనలో ఒక ఎయిరిండియా ప్రయాణికుడికి వడ్డించిన ఆహారంలో బ్లేడ్ కనిపించింది.

ఈ రెండు ఘటనలపై సంస్థ స్పందించింది. వారికి కలిగిన అసౌకర్యంపై విచారం వ్యక్తం చేసింది. తమ సమావేశాల్లో దీనిపై చర్చిస్తామని, టికెట్ బుకింగ్, సీటు వివరాలు షేర్ చేయాలని వినీత్‌ను కోరింది. ఇక రెండో ఘటనలో ఆహారంలో బ్లేడ్ వచ్చిందన్న విషయాన్ని ధ్రువీకరించింది. అది వెజిటేబుల్ ప్రాసెసింగ్ మెషిన్‌దని వెల్లడించింది. ఇలాంటివి పునరావృతం కాకుండా కేటరింగ్ సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

## పెద్దపులిని ఢీకొన్న కారు



మర్రిపాడు: వేగంగా ప్రయాణిస్తున్న కారు పెద్దపులిని ఢీకొట్టింది. ఈ ఘటన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లె సమీపంలో నెల్లూరు-ముంబయి హైవేపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బద్వేలుకు చెందిన ఐదుగురు కారులో నెల్లూరు వెళ్తున్నారు. కదిరినాయుడుపల్లె అటవీ ప్రాంతంలో పెద్దపులి రోడ్డు దాటే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తుండటంతో పులిని కారు కొంతదూరం ఈడ్చుకెళ్లింది. అనంతరం డ్రైవర్ శ్రీనివాసులు అప్రమత్తమై బ్రేక్ వేశాడు. కారు ఈడ్చుకెళ్లడంతో పెద్దపులి కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత సమీపంలోని అటవీ ప్రాంతంలోకి పారిపోయింది.

ఊహించని ఈ ఘటనతో కారులోని ఐదుగురూ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రస్తుతం వారంతా సురక్షితంగా ఉన్నారు. ఈ ప్రమాదంతో కారు ముందుభాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లి కూంబింగ్ చేయనున్నట్లు తెలిపారు. పెద్దపులి సంచారంతో మర్రిపాడు మండలంలోని అటవీప్రాంత గ్రామాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.

## డిలీట్ చేసిన మెసేజ్‌లు భార్య కి కనిపించడంతో.... యాపిల్‌పై రూ.53 కోట్లకు దావా

భార్యకు తెలియకుండా అమ్మాయిలతో రాసలీలలు సాగించాడో వ్యక్తి. అది బయటపడకుండా ఉండేందుకు మెసేజ్‌లు డిలీట్ చేశాడు. అయినా అవి ఆమె కంట పడటంతో భర్తకు విడాకులిచ్చింది. దీనికి కారణం యాపిలేనంటూ ఆ సంస్థపై దావా వేశాడో ప్రబుద్ధుడు. తనకు జరిగిన నష్టానికి రూ.53 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశాడు. ఇంగ్లాండ్‌లో జరిగిందీ ఘటన. వివరాల్లోకి వెళితే..

లండన్‌కు చెందిన ఓ వ్యాపారి తన ఐఫోన్‌లోని ఐ మెసేజ్ యాప్ నుంచి సెక్స్‌వర్కర్లతో చాటింగ్ చేశాడు. భార్యకు ఈ విషయం తెలియొద్దని వాటిని ఎప్పటికప్పుడు డిలీట్ చేశాడు కూడా..! అయితే, ఇదే యాపిల్ ఐడీని తన కుటుంబానికి చెందిన ఐమ్యాక్‌లోనూ ఉపయోగించాడు. దీంతో ఫోన్లో మెసేజ్‌లు డిలీట్ చేసినప్పటికీ ఐమ్యాక్‌లో అలాగే ఉండిపోయాయి. ఓ రోజు వాటిని చూసిన భార్య అతడి నుంచి విడిపోయింది. దీంతో సదరు వ్యక్తి యాపిల్‌పై దావా వేశాడు.

"ఫోన్‌లో మెసేజ్‌లు డిలీట్ చేసినప్పుడు అవి పూర్తిగా తొలగిపోయాయనే అనుకుంటాం. అంతేగానీ, లింక్ చేసిన అన్ని డివైజ్‌లలో మెసేజ్‌లు ఉండిపోతాయన్న విషయం యాపిల్ యూజర్లకు స్పష్టంగా చెప్పలేదు. 'ఈ ఒక్క డివైజ్‌లోనే మెసేజ్‌లు డిలీట్ అయ్యాయి' అని సందేశమిస్తే యూజర్లు అప్రమత్తమవుతారు కదా. ఈ విషయాన్ని యాపిల్ సరిగ్గా చెప్పలేదు. నేను డిలీట్ చేసిన మెసేజ్‌లను గుర్తించిన నా భార్య విడాకులిచ్చింది. దీనివల్ల నేను 5 మిలియన్ పౌండ్లు నష్టపోయా. ఈ విషయాన్ని నేను మెల్లిగా సర్దిచెప్పేవాణ్ని. అప్పుడు మా వివాహబంధం కొనసాగేదేమో..! ఇప్పుడు ఆమె నేరుగా మెసేజ్‌లు చూడటం వల్ల పరిస్థితి తీవ్రంగా మారింది" అని ఆ వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఇందుకు గానూ యాపిల్ తనకు 5 మిలియన్ పౌండ్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 53కోట్లు) చెల్లించాలని దావా వేశాడు. ఈ పిటిషన్‌పై స్థానిక కోర్టు త్వరలోనే విచారణ జరపనుంది.

### విమానాశ్రయంలో పల్లాకు స్వాగతం పలికిన అనకాపల్లి దేశం నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించ బడిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కు విమానాశ్రయంలో స్వాగతం పలికి ఘనంగా సత్కరించిన మాజీ శాసనమండ సభ్యులు బుద్ధ నాగు జగదీష్, అనకాపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కేకేవి నారాయణరావు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ పాల్గొన్నారు.

### కూలిన బ్రిడ్జ్ పనులు తక్షణం ప్రారంభించాలి-ఎంపీ రమేష్



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** సోమవారం మధ్యాహ్నం చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేటలో కూలిన బ్రిడ్జ్ ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మరియు చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎస్ఎన్ రాజు పరిశీలించారు. వారు మాట్లాడుతూ తక్షణం పనులు ప్రారంభించే విధంగా ప్రణాళిక తయారు చేయమని ఉన్నత అధికారులను ఆదేశించారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రావుగారు రిటైర్ అయ్యారు

పెద్ద మొత్తంలో రిటైర్మెంట్ అమౌంట్ వచ్చింది. . రూ.20 లక్షలు, తన మరియు భార్య జాయింట్ అకౌంట్లో ఉంచి, ఆమెకు ఎటిఎం కార్డు పిన్ కూడా చెప్పారు.

ఒకసారి పనిమీద గంట సేపు బయటకు వెళ్లాక ఫోన్ మర్చిపోయానని గుర్తుకొచ్చింది. వెంటనే ఇంటికి వచ్చారు. . సోఫాలో పడివున్న ఫోన్ చూసి కుదుటపడ్డారు. . సోఫాలో కూర్చొని భార్యను "ఫోన్ వచ్చిందా?" అని అడిగారు.

"అవునండి. బ్యాంకు నుంచి ఫోన్ వచ్చింది జాయింట్ అకౌంట్ సమాచారాన్ని అప్డేట్ చేయమని"

రావుగారికి చెమటలు పట్టి సోఫాలో కూలబడ్డాడు. భయాందోళనతో "ఒ.టి.పి.. ఇచ్చావా ?" అని అడిగాడు.

భార్య: అవును. బ్యాంకు మేనేజర్ స్వయంగా నాకు ఫోన్ చేయగా నేను అతనికి ఇచ్చాను.

రావుగారు ఇంకా కుప్పకూలిపోయాడు. తల తిరుగుతున్నట్టు అనిపించింది. తన మొబైల్ ఫోన్లో బ్యాంక్ బ్యాలెన్స్ చెక్ చేశాడు. ఇందులో రూ.20 లక్షలు అలాగే ఉన్నాయా అని చెక్ చేసారు.

"ఏ ఓటీపీ ఇచ్చావు" అని అడిగారు.

భార్య అమాయకంగా చెప్పింది "ఓటీపీ 4042గా వచ్చింది. జాయింట్ అకౌంట్ కదా. నా వంతు ఓటీపీ 2021 ఇచ్చాను.

రావుగారికి పోయిన ప్రాణం వచ్చినట్లు అనిపించింది.

అందుకనే కదా మనలో "అర్ధాంగి" సగం అంటారు.

### పంచాంగం

మంగళవారం 18-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : శు. ద్వాదశి తె. 05.23 |
| నక్షత్రం | : స్వాతి ప. 02.43 |
| వర్జ్యం | : రా. 08.43 ల 10.26 |



పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత **పాడేరు, (విశాఖ సమాచారమ్)**

(మొదటి పేజీ తరువాయి)

### పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

కలిసి బస్సులో ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. గతంలో ఎడమగట్టు వద్ద కుంగిన గైడ్‌బండ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. 22, 23 గేట్ల నుంచి ప్రాజెక్టు పరిసరాలను చూశారు. పరిశీలన అనంతరం మధ్యాహ్నం 2 గంటల తర్వాత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. 3 గంటల తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించనున్నారు.

సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి పర్యటన ఇదే. 2014-19 మధ్య సోమవారాన్ని పోలవారంగా పిలుస్తూ క్రమం తప్పకుండా ప్రాజెక్టును చంద్రబాబు సందర్శించి పనుల పురోగతిని పర్యవేక్షించారు. అదే తరహాలో ఇప్పుడూ సోమవారం రోజునే ప్రాజెక్టు సందర్శనను మొదలుపెట్టారు.

### చిన్న బజారులో ఉచిత హోమియో వైద్య శిబిరం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక చిన్న బజారు యాత కుమ్మరి పాలెం రోడ్ వద్ద ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడినది. కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 73 వ శిబిరాన్ని ఫౌండేషన్ అధ్యక్షులు కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ప్రారంభించారు. శిబిరం లో పాల్గొన్న వైద్యులు టి జగన్నాథరావు, టి జె మోహన్, సిబ్బంది 102 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితం మందులను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కె ఎస్ ఎన్ మూర్తి, భానోజీ రావు, పద్మజ, శ్రీనివాసరావు, అనురాధ, సభ్యులు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, రాంబాబు, శంకర్, రాము, తాతాజి, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక 3 వ డివిజన్ లో తెలుగుదేశం,జనసేన, బీజేపీ శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం ఘనం గా నిర్వహించారు. స్థానిక ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు సూచనల మేరకు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజు 5 కీలక ఫైల్స్ పై సంతకాలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సందర్భం కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకొన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పార్టీ నాయకులు జి నరేంద్ర కుమార్,చురకల రమణ, మారోజు సంజీవ్ కుమార్, కాసరపు నాగరాజు, కొక్కిరి అప్పన్న కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, జి పోలిరాజు, బీజేపీ ఇంచాజీ కె రామానాయుడు, సునీత, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

# విశాఖ సమాచారమ్

మంగళవారం 18-06-2024


## గాయత్రీ మాత జయంతి

గాయత్రి సకల వేద స్వరూపిణి. అన్ని మంత్రాలకు మూల శక్తి. అందుకే గాయత్రి మంత్రం మూలమంత్రం. తల్లి ఐదు ముఖములతో ప్రకాశిస్తూ ఉంటుంది.

అవి ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలలో ప్రకాశిస్తూ ఉంటాయి. చేతులలో శంఖ, చక్ర, గద, అంకుశాదులు ధరించి దర్శనమిస్తుంది. పురాణాల ప్రకారం ఆమె ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయంలో విష్ణువు, రుద్రుడు ఉంటారని తెలుస్తోంది.

అమ్మ ప్రాతఃకాలంలో గాయత్రిగానూ, మధ్యాహ్నకాలంలో సావిత్రిగానూ, సాయంసంధ్యలో సరస్వతిగానూ పూజింపబడుతుంది. గాయత్రీధ్యానం అనంత మంత్రశక్తి ప్రదాత. అన్ని కష్టాలు, ఉపద్రవాలు శాంతిస్తాయి. గాయత్రి ఉపాసనవల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. శ్రీ ఆదిశంకరులవారు గాయత్రీమాతను అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రజపం చతుర్వేద (నాలుగువేదాల) పారాయణ మంత ఫలితాన్ని ఇస్తుంది.

గాయత్రి మాతకు ఈరోజు కనకంబరం రంగు చీరతో అలంకరణ చేస్తారు.

తామర & కలువ పువ్వులతో పూజిస్తారు.

నిమ్మకాయ పులిహోర తో నైవేద్యం పెడతారు.

**శ్రీ గాయత్రీమాత మహాత్యం**

వాల్మీకి రామాయణానికి మూలాధారం గాయత్రీ మంత్రమే. గాయత్రీ మహామంత్రానికి వ్యాఖ్యాన రూపంలో ఈ మహాకావ్య రచన జరిగిందని అంటారు.

ఓం భూర్భువస్సువః ।, తత్సవితుర్వరేణ్యం ।, భర్గో దేవస్య ధీమహి ।, ధియో యో నః ప్రచోదయాత్ ॥

ఇదే గాయత్రీ మూలమంత్రం. గాయత్రిని మించిన మంత్రం లేదు. తల్లిని మించిన దైవం లేదు.

త్రికాలలోనూ గాయత్రీ మంత్రాన్ని అనుష్ఠించటం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఆరోగ్యం, సంకల్ప బలం, ఏకాగ్రత, ఇంద్రియాలపై అదుపు సాధించటానికి ఈ మంత్రం ఉపయోగపడుతుందని మన ప్రాచీన ఋషులు చెబుతున్నారు. అటువంటి గాయత్రీ మంత్రాన్ని మించిన మంత్రం, గాయత్రీదేవిని మించిన దైవం మరెవరూ లేరన్నది అక్షర సత్యం.

హిందూ ధర్మశాస్త్రాల్లో ఆత్మశక్తిని ప్రసాదించే మంత్రాలు ఎన్నో ఉన్నప్పటికీ, వాటన్నింటిలో గాయత్రీమంత్రం సర్వశ్రేష్ఠమైనది. నాలుగు వేదాలలో గాయత్రితో సమానమైన మంత్రం ఏదీ లేదని విశ్వామిత్రుడు చెబుతాడు.

ప్రతినిత్యం నియమనిష్ఠలతో గాయత్రిని ధ్యానించలేని, ఉపాసించలేనివారు గాయత్రీ మంత్రాన్ని త్రికాలలోనూ పదిసార్లు చొప్పున జపిస్తే చాల మంచిది. ఏ పనిలో ఉన్నప్పటికీ చేస్తున్న పనిని కాసేపు ఆపి, కాళ్ళకు ఉండే పాదరక్షలను వదిలిపెట్టి ఈ మంత్ర జపం చేయువచ్చు. గాయత్రీమంత్రాన్ని జపం చేస్తే మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. గాయత్రీమంత్రంతో పాటుగా ప్రతి ఒక్కరూ 'ఓం నమో గాయత్రీ మాత్రే' అని ఎన్నిసార్లు వీలైతే అన్నిసార్లు జపిస్తే తప్పక సత్ఫలితాలను పొందుతారు. శ్రీ గాయత్రీమాత అనుగ్రహం తప్పక లభిస్తుంది.

బ్రాహ్మీ ముహూర్తకాలంలో ప్రకృతిలో చేతనాశక్తి పరుచుకుంటున్నవేళ, నిర్మల నదీతరంగాలు వేదనాదంలా తరంగించే వేళ అపూర్వ తేజోవిరాజితుడైన మునిసత్తముని కంఠంలో నుండి వెలువడిన సుస్వర మంత్రఝరి, సృష్టి ఉత్పత్తి, వర్తన, పోషణాలను నిర్దేశించిన అద్భుత చంధోతరంగం గాయత్రీ మంత్రం. ఆ ఋషిసత్తముడు మరెవరో కాదు. సృష్టికి ప్రతిసృష్టి చేసిన అపూర్వ తపోబలసంపన్నుడు విశ్వామిత్ర మహర్షి. ఆ మహార

ఋషి తపశ్శక్తిలోంచి వెలువడిన మంత్రమే ఇది.

గాయత్రి మంత్రంలో నిక్షిప్తమై ఉన్న 24 దేవతా శక్తులు

గాయత్రీ మంత్రంలోని 24 దేవతలు, వారి చైతన్య శక్తులు:

01. **వినాయకుడు:** సఫలత్వ శక్తికి అధిపతి. విఘ్ననాయకుడైన వినాయకుడు బుద్ధినీ, జ్ఞానాన్నీ ప్రసాదిస్తాడు.

02. **నృసింహ స్వామి:** పరాక్రమ శక్తికి అధిపతి, పురుషార్థ, పరాక్రమ, వీరత్వ విజయాలను ప్రసాదించేది ఈయనే.

03. **విష్ణుమూర్తి:** పాలనాశక్తికి అధిష్ఠాత అయిన విష్ణు సర్వజీవ రక్షకుడు.

04. **ఈశ్వరుడు:** సకల జీవులకూ ఆత్మపరాయణత్వాన్ని సర్వవిధ కల్యాణశక్తులనూ ప్రసాదించే దయామయుడు.

05. **శ్రీకృష్ణుడు:** యోగశక్తికి అధిష్ఠాత అయిన కృష్ణ భగవానుడు ప్రాణులకు కర్మయోగ ఆత్మనిష్ఠలను, వైరాగ్య, జ్ఞాన, సౌందర్యాదులును ప్రసాదిస్తాడు.

06. **రాధాదేవి:** ఈమె ప్రేమశక్తికి అధిష్ఠాత్రి. భక్తులకు నిజమైన ప్రేమ భావాన్ని కలుగజేసి అసూయ, ద్వేషభావాలకు దూరం చేస్తుంది.

07. **లక్ష్మీదేవి:** ధన వైభవ శక్తులకు అధినేత్రి. సకల లోకానికీ ఐశ్వర్యం, సంపద, పదవి, వైభవం, ధనం, యశస్సులను పుష్కలంగా అందిస్తుంది.

08. **అగ్నిదేవుడు:** తేజోశక్తికి అధినేత అయిన ఈయన ప్రకాశం, శక్తి, తేజస్సు శక్తి సామర్థ్యాలను ప్రాసాదిస్తాడు.

09. **మహేంద్రుడు:** రక్షాశక్తికి అధిష్ఠాత, అనారోగ్యాలు, శతృభయాలు, భూతప్రేతాదులు నుండి రక్షిస్తాడు.

10. **సరస్వతి:** విద్యా ప్రదాత. జ్ఞానాన్ని, వివేకాన్ని, బుద్ధిని ప్రసాదిస్తుంది.

11. **దుర్గాదేవి:** దమనశక్తికి అధిష్ఠాత్రి. అన్ని బాధలనూ తొలగించి, శత్రువుల బారి నుండి కాపాడుతూ సకల ఐశ్వర్యాలను ప్రసాదిస్తుంది.

12. **ఆంజనేయుడు:** నిష్ఠాశక్తికి ఉపకారి హనుమంతుడు. తన భక్తులకు భక్తి, నిష్ఠ, కర్తవ్యపరాయణతత్త్వం, బ్రహ్మచర్య పాలనాశక్తి ప్రసాదిస్తాడు.

13. **భూదేవి:** ధారణాశక్తికి అధినేత్రి. సకల ప్రాణకోటికి క్షమాశీలత్వాన్ని, ధైర్యాన్ని, దృఢత్వాన్ని, నిరంతరత్వాన్ని ప్రసాదిస్తుంది.

14. **సూర్య భగవానుడు:** ప్రాణశక్తికి అధిపతి. ఆరోగ్యాన్ని, సుదీర్ఘ జీవనాన్ని, ప్రాణశక్తికి, వికాసాన్ని, తేజస్సును ప్రసాదిస్తాడు.

15. **శ్రీరాముడు:** ధర్మం, శీలం, సౌమ్యత, మైత్రి, ధీరత్వం లాంటి గుణాలకు ప్రతీక. మర్యాదాశక్తికి అధిష్ఠాత ఈయన.

16. **సీతాదేవి:** తపశ్శక్తి అధిష్ఠాత్రి. అనన్య భావాలతో భక్తులను తపోనిష్ఠులుగా తయారుచేసి మ, అధ్యాత్మికోన్నత మార్గానికి ప్రేరేపించేదీమే.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం గా ఉండాలి



పార్వతీపురం/కొమరాడ, (విశాఖ సమాచారమ్): సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహన్ రావు అన్నారు. చంద్రంపేట, మార్కొండపుట్టి గ్రామాలను సోమవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా సందర్శించి గ్రామాల్లో ఫీవర్ సర్వే,డ్రైడే కార్యక్రమాలు ఏ మేరకు చేపడుతున్నారో పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో దోమల లార్వా వృద్ధి చెంది చెందే ప్రదేశాలను సకాలంలో గుర్తించి,నివారణ చర్యలు చేపడుతన్నదీ, లేనిదీ, గ్రామాల్లో జ్వరాలు ఏమైనా ఉన్నాయా తదితర వివరాలపై ఆరా తీశారు.జూన్1 నుండి 30 వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా అక్కడ ప్రజలకు మలేరియా,డెంగ్యూ తదితర సీజనల్ వ్యాదుల పై అవగాహన కల్పించారు.జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా ప్రబలుతాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని ముఖ్యంగా ఉపయోగంలో లేని పడవేసిన తొట్లు,డబ్బాలు, టైర్లు,కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతాయని వాటిని తొలగించాలని అన్నారు. ప్రతీ రోజూ డ్రైడే పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపటి జ్వరాలకు సకాలంలో గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో పని చేస్తున్న గెస్ట్ టీచర్స్,లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని కిడారికి వినతిపత్రం



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్సిట్యూట్(సొసైటీ) గురుకులం పని చేస్తున్న గెస్ట్ ఉపాధ్యాయుల,లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ని కలిసి గత 10 సంవత్సరాల పై బడి గురుకులంలో గెస్ట్ ఉపాధ్యాయులు,లెక్చరర్స్ గా పని చేస్తున్నామని కానీ గత ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కరించాలేదని ఆవేదన వ్యక్తం చేసారు సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గెస్ట్ ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళి గెస్ట్ ఉపాధ్యాయుల,లెక్చరర్స్ సమస్యలు తప్పకుండ పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## ఋషికొండను బోడికొండగా చేసి రాజమహల్ నిర్మాణం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అహ్లాదానికి, పర్యాటక అందాలకు నిలయం గా ఉన్న ఋషికొండ ను బోడి కొండ గా మార్చి అక్కడ కోట్లాది ప్రజా ధనం తోఎవరి కంట పడకుండా పోలీస్ బందోబస్తు కాపలా తో సర్వ విలాసవంతమైన హంగులతో రాజమహల్ నిర్మాణం జరిగింది. అప్పటి ప్రభుత్వ కాలం లో అటు వైపు చూసిన వారిదే తప్పు అన్నట్లు వారిపై తప్పుడు కేసులు బనాయించడం, అటు వైపు రాకపోకలు సాగించే వారిపై అనేక ఆంక్షలు పెట్టిన ప్రభుత్వం ఘోర తప్పిదం చేసింది.అప్పట్లో నిజనిజ నిర్ధారణకు, ఋషికొండలో జరుగుతున్న నిర్మాణలను చూసేందుకు ఇటు తెలుగుదేశం నాయకులు, అటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, న్యాయవాదులు, పలువురు ప్రముఖుల ను ప్రభుత్వం అనేక ఒత్తిడిలకు గురి చేసి వారిని చూడనీయకుండే వెనుకకు పంపించేసింది. మరో వైపు పర్యావరణ వేత్తలు ఆందోళన చేపట్టిన జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదనేది పాఠకులకు విధితమే. పైగా అప్పట్లో వైసీపీ నాయకులు అది ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం అని ఒకసారి, విశాఖ ఆర్థిక రాజధాని అవుతుంది కావున అక్కడనుండే ముఖ్యమంత్రి పాలన చేస్తారని ప్రజలను నమ్మించలేక నమ్మించే ప్రయత్నం చేసారు. ఇది అప్పటి మాట.

**మరి నేడు:** వైసీపీ ప్రభుత్వం ఘోర పరాజయం అవ్వడం, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం రావడం తో ఋషికొండ లో నూతన నిర్మాణం ను చూసేందుకు ఇటు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, ప్రజలు ఆశక్తి కనబరిచి ఆదివారం ఋషికొండ కు చేరుకొన్నారు. లోపలికి వారు చేరుకోవడం తో వారి కళ్ళు ఒక్కసారిగా బైర్లు కమ్మాయి. వందల కోట్లతో నిర్మితమైన రాజవంశీకుల అంతఃపురాలు, భవంతులు పోలినట్లు ఏకంగా జగన్ ప్రభుత్వం రాజ మహల్ నే నిర్మించేసింది.

అతి ఖరీదైనా ఇటాలియాన్ గ్రానైట్ రాళ్ళతో మార్బుల్స్, ఖరీదైనా ఫాన్ లో విలాసవంతమైన సమావేశ మందిరం, ఇళ్లను పోలే విధం గా కోట్లాది రూపాయిలతో నిర్మించిన బాత్రూం లు దానిలో సెంట్రల్ ఏసి ఒక్కొక్క కమ్మోడ్ సుమారు 10 లక్షల విలువ చేసే విధం గా అమరికలు ఇలా ఒకటేమిటి సుమారు 500 కోట్ల ప్రజాధనం తో జగన్ ఏకంగా రాజ మహల్ నే నిర్మించేసారు. రాజమహల్ ను సందర్శించిన భీమిలి ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఋషికొండ లో పర్యాటక భవనాలను బలవంతం గా కూలగొట్టి పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించి తన సొమ్ము తో కాకుండ ఏకంగా కోట్లాది రూపాయిల ప్రజాధానం తో ఏకం గా రాజమహల్ నే నిర్మించేసారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వానికి సవివరం గా నివేదిస్తామని ఆయన స్పష్టం చేసారు.

## మాజీ మంత్రి దాడిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, భాజపా, జనసేన కూటమి తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొణతాల రామకృష్ణ అమరావతిలో ప్రమాణ స్వీకారం అనంతరం అనకాపల్లి విచ్చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన శ్రీ కొణతాల రామకృష్ణ మాజీ మంత్రి, తెదేపా కేంద్ర ఎన్నికలు, మీడియా సమన్వయకర్త దాడి వీరభద్రరావును గవరపాలెంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన శ్రీ కొణతాల రామకృష్ణను శాలువతో ఘనంగా సత్కరించి ఎన్నికల్లో అఖండ విజయం సాధించినందుకు దాడి వీరభద్రరావు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేకే విఏ నారాయణరావు, వీరభద్రరావు రామకృష్ణ లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ దాడి జైవీర్ రామకృష్ణను గజమాలతో సత్కరించారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా ఆంజనేయ స్వామి తిరు కళ్యాణం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక పెద్ద బజారు వద్ద గల దాసాంజనేయ స్వామి ఆలయంలో సువర్చల సహిత ఆంజనేయ స్వామి తిరు కళ్యాణం వేడుకగా నిర్వహించబడినది. జ్యేష్ట శుద్ధ దశమి ని పురస్కరించికొని ఆలయ వంశపారంపర్య అర్చకులు వంశీ మోహనాచార్యులు ఉదయం స్వామి వారికి భూర్జ పత్రాలు, సింధూరంలతో పూజలు అర్చనలు, అభిషేకములు చేసారు. అనంతరం ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షం లో స్వామి వారి తిరు కళ్యాణం ఆద్యంతం వేడుకగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## "సమయస్ఫూర్తి"

పరిణితి కానవస్తోంది.

సర్దుకు పోయే మనస్తత్వం, గెలిచిన సీనియర్ అధికార పార్టీ నాయకులది. గత్యంతరం లేదు, చంద్రబాబు కి ఎదురు తిరిగి మనగలగలేము, అన్న అవలోకనం. మంచి పరిణామమే. అవకాశం అందరికీ ఇవ్వాలి. సామాజిక న్యాయం కాదనలేం.

యువత కు ప్రాధాన్యత ఆవశ్యం. అలాగే ఎన్నికల ముందు పార్టీ మారిన వారికి పెద్ద పీట వేయక తప్పదు. వర్ధించిన విస్తరి వారిది.

ఇలాంటి వారికే ప్రాధాన్యత ఇటు రాష్ట్రాల లోనైనా, అటు కేంద్రంలోనైనా నేడు సర్వ సామాన్యం. అది వాళ్ళ చతురత ముందు చూపు అనుకోక తప్పదు.

ఇది కొందరికి విరుగుడు పడదు. ఐనా తప్పదు ఏదో ఒక పదవి రాక మానదు అన్న ఆశావహ ధృకపదం, ఎదురు చూపు.

ఎవరికీ చెప్పుకోలేరు, తప్పుకోలేరు, మాట్లాడలేరు.

నోరు కట్టేసుకోవడమే మంచిది అన్న నిర్ధారణకు వస్తారు.

ఇది రాజకీయ క్రీడ తప్పదు. రాజకీయాలలో మనగలగాలంటే ఇలాంటివన్నీ పట్టించుకోకూడదు.



అప్పుడే రాటుదేరి రాజకీయ భవిష్యత్తు సిద్ధిస్తుంది అని అనుకోవడం తప్ప వేరే మార్గం లేదు, సమయస్ఫూర్తి తో.

డా. నందూరి రామక్రిష్ణ

## ఎమ్మెల్యే కొణతాలను సత్కరించిన బుద్ధ




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శాసనసభ్యునిగా ఎన్నికైన కొణతాల రామకృష్ణ అమరావతి నుండి అనకాపల్లి వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో ఎమ్మెల్యే రామకృష్ణను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేకే విఏ నారాయణ రావు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి అపూర్వ స్వాగతం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి తగరపువలస లో సోమవారం అపూర్వ స్వాగతం లభించింది. విశాఖ విమానాశ్రయం నుండి శ్రీకాకుళం జిల్లా లో గల తన స్వగ్రామం నిమ్మాడకు వెళుతున్న సందర్భం గా ఆయన్ను , రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చేనాయుడులను తగరపువలస జాతీయ రహదారి వద్ద తెలుగుదేశం శ్రేణులు ఘనంగా స్వాగతించి వారిని గజమాలల తో సత్కరించారు. కార్యక్రమం పార్టీ కి చెందిన పలువురు పాల్గొన్నారు.

## పురోహిత అర్చక సంఘము ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేఖం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక తగరపువలస వద్ద మార్కెట్ ఎదురుగా ఉన్న స్థలం లో జగద్గురు ఆదిశంకరాచార్య బ్రాహ్మణ పురోహిత అర్చక సంఘము ఆధ్వర్యంలో ఆదివారం మహా రుద్రాభిషేఖ పూజలు జరగాయి.చిట్టివలస, తగరపువలస, సంగివలసలకు చెందిన పురోహితులు అర్చకులు లోక కల్యాణార్థం రుద్రాభిషేక సహిత రుద్ర హోమం, గాయత్రి హోమంలను భక్తుల సమక్షం లో సంప్రదాయబద్ధం గా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భం గా సంఘము ప్రతినిధులు మాట్లాడుతూ భూమండలం పై సర్వ ఉపద్రవాలు తొలగి ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలనే ఉద్దేశ్యం తో పుణ్య కార్యం తలపెట్టామని వారు అన్నారు. కార్యక్రమంలో సంఘము గౌరవ సలహాదారులు దార్లపూడి కైలాసం, సిద్ధాంతి మధిర రమణ,మేక శంకర శర్మ సంఘము అధ్యక్షులు రామాయణం బుచ్చి కామేశ్వరశర్మ, ఉపాధ్యక్షులు నేతేటి శశిభూషణ్ శర్మ, కోశాధికారి పెంట వెంకట రమణ శర్మ, ఉప కార్యదర్శి ముట్నూరు రాజేష్ శర్మ, సభ్యులు భోగాపురపు కార్తికేయ శర్మ, నేరెళ్ల విశ్వేశ్వర శర్మ, దార్లపూడి కామేశ్వర శర్మ, బూరడ కామేశ్వర శర్మ, రామాయణం మారుతి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన మెడ నొప్పి కూడా క్యాన్సర్ సంకేతం కావొచ్చు



భరించలేని, నిరంతర మెడ నొప్పి నేడు చాలా మంది బాధపడుతున్న ఆరోగ్య సమస్య. యువకుల నుంచి వృద్ధుల వరకు చాలా మంది మెడనొప్పితో బాధ పడుతున్నారు. మెడ నొప్పి అనేక కారణాల వల్ల వస్తుంది. కారణాన్ని బట్టి మెడ నొప్పి కొన్ని రోజుల నుండి సంవత్సరాల వరకు ఉంటుంది. కండరాల ఒత్తిడి, ఒకేచోట కదలకుండా చేసే పని, ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల మెడ నొప్పి వస్తుంది. అయితే, నెక్ క్యాన్సర్ కూడా నిరంతర మెడ నొప్పికి కారణం కావొచ్చు అంటున్నారు. మెడ నొప్పి, నెక్ క్యాన్సర్ మధ్య సంబంధాన్ని పరిశీలించినట్టయితే మెడ నొప్పి కూడా మెడ క్యాన్సర్ లక్షణం అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఇది చాలా అరుదు. మెడ క్యాన్సర్‌ను 'హెడ్ అండ్ నెక్' క్యాన్సర్ అంటారు. ఈ క్యాన్సర్ మొదట నోరు, నాలుక, గొంతు, పెదవులు, లాలాజల గ్రంథి, ముక్కు, చెవులను ప్రభావితం చేస్తుంది. అందుకే దీన్ని హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ అంటారు.

ప్రభావిత అవయవాన్ని బట్టి లక్షణాలు మారవచ్చు. ధూమపానం, మద్యపానం, హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఈ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. గొంతు నొప్పి, దీర్ఘకాలిక గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు. వాయిస్‌లో మార్పులు, ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది కూడా లక్షణాలు. అలాగే, వారాలు గడిచినా మానని నోటిలో పుండ్లు, నోటిలో లేదా మెడలో గడ్డలు, చిగుళ్ళలో రక్తం కారడం, నోరు తెరవడంలో ఇబ్బంది, నాలుక, బుగ్గలు రంగు మారడం, ఊపిరి ఆడకపోవడం, మాట్లాడలేకపోవడం, తలనొప్పి, వాపు. ముఖం, మెడ వాపు, మెడ నొప్పి, ముక్కుపుడకలు, చెవి నొప్పి మొదలైనవి. మీకు ఈ లక్షణాలు ఏవైనా ఉంటే, మీకు వ్యాధి ఉందని భావించకుండా వైద్యుడిని సంప్రదించాలి.

మొదట, మీ మెడ నొప్పి క్యాన్సర్ కంటే ఇతర సాధారణ కారణాల వల్ల కావచ్చునని అర్థం చేసుకోండి. కంప్యూటర్‌ను ఎక్కువగా ఉపయోగించడం, బరువైన బ్యాగ్‌లు ధరించడం, కండరాల ఒత్తిడి మరియు మానసిక ఒత్తిడి మెడ నొప్పికి కారణమవుతాయి. అయితే, మీరు నిరంతరంగా, ఎడతెగని మెడ నొప్పిని అనుభవిస్తే మాత్రం వెంటనే వైద్యుడిని సంప్రదించటం మంచిది.

# మీరు కూర్చునే భంగిమ తప్పుగా ఉంటే ఈ సమస్యలు వస్తాయి జాగ్రత్త



ఈ రోజుల్లో కూర్చుని చేసే ఉద్యోగాలు ఎక్కువయ్యాయి. గంటల తరబడి ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ల ముందే గడిపేస్తున్నారు. పనిపూర్తైతే మొబైల్ ఫోన్ ముందేసుకుని కూర్చుంటున్నారు. అయితే, గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు, మొబైళ్ల ముందు కాలం గడిపేస్తే మనం కూర్చునే భంగిమ మీద కూడా ప్రభావం పడుతుందని అంటున్నారు. ఇది, మీ మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. పేలవమైన భంగిమ ఉంటే వెన్నెముక, మెడ ఎముకలపై చెడు ప్రభావం పడుతుందని అంటున్నారు. ఈ రోజు ప్రపంచ వెన్నెముక దినోత్సవం. ప్రతి ఏడాది అక్టోబర్ 16న దీన్ని నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో, మీరు సరైన భంగిమలో కూర్చోకపోతే మీ ఆరోగ్యం ఎలా ఎఫెక్ట్ అవుతుందో ఈ స్టోరీలో చూద్దాం. వీపు కండరాలు, మోకాళ్ల వెనకుండే కండర బంధనాల వంటివన్నీ మనకు తెలియకుండానే శరీర భంగిమను కాపాడుతుండటం. ఒకవైపు ఎముకలు శరీరాన్ని నిటారుగా నిలబెడుతుంటే మరోవైపు కండరాలు, కండర బంధనాలన్నీ వాటికి దన్నుగా నిలుస్తూ గురుత్వాకర్షణ శక్తి ప్రభావాన్ని తట్టుకునేలా సహకరిస్తుంటాయి.

**తప్పు భంగిమలో కూర్చోవడానికి కారణాలు:** ఎక్కువసేపు కూర్చోవడం, సరికాని ఎర్గోనామిక్స్, కండరాల బలహీనత, కాలక్రమేణా ఏర్పడిన స్లాచింగ్ లేదా హంచింగ్ వంటి అలవాట్లు.

ఆఫీసుల్లో ఎక్కువసేపు కూర్చొని పనిచేయటం కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లలో అదే పనిగా తలదూరుస్తుండటం.

**స్పాండిలైటిస్:** పేలవమైన భంగిమ స్పాండిలైటిస్ సమస్యకు దారితీస్తుంది. మీరు తరచు సరైన భంగిమలో కూర్చోకపోతే వెన్నెముక వాపు వస్తుంది, ఇది దీర్ఘకాలిక వెన్నునొప్పి, దృఢత్వాన్ని కలిగిస్తుందని అంటు న్నారు. మెడ, వెన్ను అదేపనిగా ముందుకు వంగిపోయినట్టయితే శరీర భంగిమ దెబ్బతిని రకరకాల సమస్యలు తలెత్తుతాయి. కటి భాగంలో నొప్పి, వీపు బిగుసుకుపోవటం, వెన్నెముక బలహీనపడటం, నొప్పి వంటి ఇబ్బందులు మొదలవుతాయి.

**మైగ్రేన్ సమస్య తలెత్తుతుంది:** తప్పు భంగిమలో కూర్చుంటే మెడ కండరాలను దెబ్బతీస్తుంది. ఇది టెన్షన్ తలనొప్పి, మైగ్రేన్ తలనొప్పులకు కారణం అవుతుంది. చాలా సందర్భాలలో పుర్రె పునాదిలో నెప్పి వచ్చే అవకాశం ఉంది. కొన్నిసార్లు, ముఖం, నుదిటిపై కూడా నొప్పి రావచ్చు.

**మెడ, వెన్ను నొప్పి:** ఎక్కువసేపు మెడ, వెన్నెముక వంచి కూర్చుంటే వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. దీని కారణంగా మెడ, వీపు భాగాలలో దీర్ఘకాలిక నొప్పి, అసౌకర్యానికి కారణం అవుతుంది.

**కార్పల్ టన్నెల్ సిండ్రోమ్:** పని చేసేప్పుడు మణికట్టు, చేతిని సరిగ్గా ఉంచకపోతే మధ్యస్థ నాడి కుదింపునకు గురవుతుంది. దీని కారణంగా చేతి, మణికట్టులో తిమ్మిరి, నొప్పికి కారణం అవుతుంది.

**టెండినిటిస్:** తప్పు భంగిమలో కూర్చుంటే స్నాయువుల వాస్తాయి. టెండినిటిస్ గాయాలకు దోహదపడుతుంది.

# కొబ్బరిని కూరల్లో వేయడం ఆరోగ్యానికి మంచిదేనా



సాధారణంగా కొబ్బరినూనె ఆరోగ్యానికి మంచిది. కేరళ ప్రజలు దీనిని ఎక్కువగా వాడతారు. అయితే, దీనిని వాడడం మంచిది కాదని కొంతమంది భయపడతారు. అందులో నిజం ఉందా లేదా తెలుసుకోండి.

**ఆరోగ్యానికి కొబ్బరి:** కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తక్కువగా వాడాలి. కొబ్బరి కూరల్లో వేస్తే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇందులో పీచు పదార్థం ఉంటుంది. అది ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్ అందించే లారిక్ యాసిడ్ కూడా ఇందులో ఉంటుంది. కానీ, కొబ్బరిని పాలలా చేసినప్పుడు ఫైబర్ తగ్గుతుంది.

**కొకొనట్ జ్యూస్:** కూల్ కూల్‌గా కొకోనట్ జ్యూస్ తాగేద్దాం.

**ఎలా వాడాలి:** కొబ్బరిని ఫ్రై చేసి తినడం మంచిది కాదు. ఎందుకంటే కొబ్బరిని వేడి చేసినప్పుడు అందులోని సుగంధ పాలీసైక్లిక్ హైడ్రో కార్బన్స్ ఏర్పడతాయి. కొబ్బరిని కాల్చినప్పుడు ఎర్రగా అయి పోతుంది. దీని వల్ల అసిడిటీ, గుండెల్లో మంట, పేగు సమస్యలు వస్తాయి.

**కొబ్బరి తురుము, పాలు:** కొబ్బరి తురుము వేసినా పాలను తక్కువగా వేయడం మంచిది. ఇది శరీరానికి శక్తిని అందించగలదు. ఇందులో మాంగనీస్, సెలీనియంలు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఆరోగ్యకరమైన ఆహారం కూడా. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని పెంచి మంచి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది కాబట్టి, ఇందులోని కొవ్వు వల్ల కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. ఇక కొబ్బరి పాలు, కొబ్బరితో ఫుడ్ చేసి తింటే త్వరగా ఆకలి అవుతుంది. కాబట్టి, దీన్ని తక్కువగా తీసుకోవాలి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు.

**మొత్తంగా:** మొత్తంగా కొబ్బరి ఆరోగ్యానికి మంచిది. అలా అని ఎక్కువగా తినడం, ఫ్రై చేసి తినడం అంత మంచిది కాదు. కొద్ది పరిమాణంలో అది కూడా అలానే తినడం మంచిది. దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

# మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే ఆహారాలు




గుండె మన శరీరంలో ముఖ్యమైన భాగం. గుండెను జాగ్రత్తగా కాపాడు కుంటేనే మనం జీవించగలం. పేలవమైన జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అనేక పోషకాలు గుండె పనితీరుకు మద్దతు ఇస్తాయి, వాటిలో పొటాషియం ఒకటి. గుండె సక్రమంగా పని చేయడానికి పొటాషియం సహకరిస్తుంది. రక్తంలోని పొటాషియం గుండె వేగాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయ పడుతుంది. రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. పొటాషియం కండ రాలు, గుండె సంకోచాలను కూడా నియంత్రిస్తుంది. మన శరీరంలో పొటాషియం స్థాయిలు తక్కువైతే బలహీనత, కండరాల తిమ్మిరి, క్రమరహిత హృదయ స్పందన, పేలవమైన జీర్ణక్రియ, తిమ్మిరి వంటి సమస్యలు ఎదురవుతాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ పొటాషియం రిచ్ ఫుడ్స్, సోడియం తక్కువగా ఉండే ఆహారం హైపర్‌టెన్షన్ తగ్గిస్తాయి, గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే పొటాషియం రిచ్ ఫుడ్స్ ఇవే.


**అరటిపండ్లు:** అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఏడాది పొడవునా అరటిపండ్లు సులభంగా లభిస్తాయి. మామూలు సైజు అరటిపండు ఒకటి తిన్నా రోజుకు అవసరమైన పొటాషియంలో 9% లభించినట్టే. అందుకే అరటిపండ్లు ఎక్కువగా తినేవారికి గుండెజబ్బు ముప్పు 27% తక్కువని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. రోజూ అరటిపండ్లు తింటే విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు మన శరీరానికి అందుతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి.

**డ్రైడ్ ఆప్రికాట్స్:** డ్రైడ్ ఆప్రికాట్స్ మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. ఎండిన ఆప్రికాట్స్ రోజూ తీసుకుంటే కంటి ఆరోగ్యాన్ని, జీర్ణశక్తిని, చర్మ ఆరోగ్యాన్ని పెంచుతుంది, బరువును తగ్గిస్తుంది. వీటిలో పొటాషియం, ఐరన్, బీటా కెరోటిన్, ఫైబర్‌తో పాటు విటమిన్ సి ఉంటుంది. మీ సాయంత్రం స్నాక్స్‌లో ఎండిన ఆప్రికాట్‌లను తీసుకోండి.

**పాలకూర:** పాలకూరలో పొటాషియం అధికంగా ఉంటుంది. దీంతో పాటు దాదాపు 13 రకాల యాంటీ యాక్సిడెంట్లున్నాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుంచి గుండెను రక్షిస్తాయి. పాలకూరలో ఇందులో విటమిన్ ఎ, బి, సి, కె, జింక్, మెగ్నీషియంతో పాటుగా ఐరన్ శాతం కూడా ఎక్కువే. ఇది రక్తహీనత రాకుండా చూస్తుంది. దీనిని సలాడ్‌లు, స్మూతీస్, కూరల్లో యాడ్ చేసుకోవచ్చు.

**ఆరెంజ్:** కమల పండులో విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. నారింజలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని వాపును తగ్గిస్తాయి. మీరు తరచు ఆరెంజ్, ఆరెంజ్ జ్యూస్ తీసుకోవచ్చు. వేరుశెనగ, బంగాళ దుంప, టమాటా, అవిసె గింజల్లోనూ పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది.

# బియ్యం కడిగిన నీళ్లతో మెరిసే సౌందర్యం



దుమ్ము- ధూళి, కాలుష్యం, మేకప్ కారణంగా చర్మ ఆరోగ్యం మరింత దిగజారిపోతుంది. చర్మ సంరక్షణలో బియ్యం నీళ్లు ప్రభావవంతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్ ఫేస్ వాష్ ప్రస్తుత కాలంలో ట్రెండింగ్‌లో ఉంది. బియ్యం కడిగిన నీళు చర్మానికి సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది.


మార్కెట్లో దొరికే ప్రసిద్ధ బ్రాండ్ల రైస్ వాటర్ ఫేస్ వాష్‌లను కొనుగోలు చేసే బదులు ఇంట్లోనే సహజంగా తయారు చేసుకోవచ్చు. ఇంట్లో రోజూ అన్నం వండేందుకు బియ్యం కడుగుతుంటారు. ఈ నీళ్లలో అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి అనేక మినరల్స్ ఉంటాయి. ఇది చర్మ ముడతలు, ఫైన్ లైన్లను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని బిగుతుగా కూడా చేస్తుంది.

బియ్యం కడిగిన నీళ్లు చర్మాన్ని శుభ్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది చర్మంపై పేరుకుపోయిన మేకప్, నూనెలను తొలగిస్తుంది. చర్మం pH స్థాయిని కూడా క్రమబద్ధీకరిస్తుంది.

సీజన్ మారే సమయంలో గాలిలో తేమ క్రమంగా తగ్గుతుంది. ఫలితంగా చర్మం పొడిబారవచ్చు. కానీ బియ్యం నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. పొడి చర్మానికి క్లెన్సర్‌గా బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.

ప్రతి రోజు బియ్యం నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోవచ్చు. చర్మ సంరక్షణలో ఇది ఆరోగ్యకరమైన పద్ధతి. బియ్యం కడిగిన నీళ్లు చర్మంపై సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది. దీనిని ఎలా వినియోగించాలంటే ముందుగా బియ్యాన్ని కడిగి నీళ్లను స్ప్రే బాటిల్ నింపుకోవాలి. బియ్యం కడిగిన నీటిని టోనర్ లాగా ముఖంపై స్ప్రే చేసుకోవాలి. తర్వాత కాటన్‌బాల్‌తో ముఖాన్ని తుడుచుకోవాలి. ఇది చర్మ ఉపరితలంపై పేరుకుపోయిన మురికి, మేకప్, నూనెలను శుభ్రపరుస్తుంది.

# ఆకలి వేయట్లేదా? ఇష్టమైన ఫుడ్ కూడా తినాలనిపిచ్చట్లేదా? మీ లివర్ సమస్యలో ఉన్నట్లే



లివర్ మన శరీరంలో అతిపెద్ద అవయవం, అంతేకాదు కీలకమైనది కూడా. లివర్ మన శరీరంలో 500 పైగా పనులు నిర్వహిస్తుంది. ఇది మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణం కావటానికి సహాయ పడుతుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రొటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. అయితే చాలా మంది దీని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. దీని ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. లివర్ పనితీరు మందగిస్తే మొదట్లోనే కొన్ని సంకేతాలు చూపిస్తాయి. వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం మంచిది. మీ లివర్ ప్రమాదంలో ఉందని చెప్పే సంకేతాలు ఏమిటో చూద్దాం.

**ఆకలి మందగిస్తుంది:** మీ లివర్ పనితీరు మందగిస్తే ఆకలి తగ్గుతుంది. తినే విధానంలో మార్పులొస్తాయ్, ఇష్టమైన ఆహారాలపైనా విరక్తి పుడుతుంది. జీవక్రియ, జీర్ణక్రియలో లివర్ కీలకపాత్ర పోషిస్తుంది. లివర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే ఆహారం తినాలనే కోరిక తగ్గుతుంది. మీకూ ఈ లక్షణం ఉంటే వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.

**లివర్ సమస్యలు రావడానికి కారణాలు ఇవే:**

**వాంతులు:** లివర్ సమస్యలు ఉంటే వాంతులు, కళ్లు తిరగడం, కండరాల నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. కాలేయం శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే రక్తప్రవాహంలో విష పదార్థాలు పేరుకుపోతాయ్. దీంతో వికారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి.

**చర్మంపై బొబ్బలు, మచ్చలు:** పోర్ఫిరియా కుటానియా టార్డా అనే సమస్య ఉంటే సూర్యరశ్మికి గురైనప్పుడు చర్మంపై బొబ్బలు వస్తాయ్. కొన్ని ప్రొటీన్లు (పోర్ఫిరిన్లు) మీ లివర్‌లో ఏర్పడి రక్తం చర్మంలోకి వెళ్లడం వల్ల ఇది సంభవిస్తుంది. ఈ ప్రొటీన్లు మీ చర్మాన్ని చాలా సున్నితంగా చేస్తాయి, ప్రత్యేకించి మీరు ఎండలో ఉన్నప్పుడు. ఈ అదనపు పోర్ఫిరిన్ చర్మంలో పేరుకుపోతుంది, ఇది చర్మాన్ని సున్నితంగా మార్చి బొబ్బలు, మచ్చలు ఏర్పడేలా చేస్తుంది.

**మెడ నల్లబడిందా?** ఫ్యాటీ లివర్, లివర్ పనితీరులో లోపం, శరీరంలో అధిక ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఎదురవుతుంది. ఇది అకాంథోసిస్ నైగ్రికన్స్‌కు దారితీస్తుంది. దీని కారణంగా మెడ నల్లబడే అవకాశం ఉంది.

**రక్తం గడ్డకట్టదు:** రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రొటీన్లను ఉత్పత్తి చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పనితీరులో లోపం ఉంటే రక్తం గడ్డకట్టే ప్రొటీన్‌లన్ను ఉత్పత్తి చేసే సామర్థ్యం తగ్గుతుంది. దీని కారణంగా చిన్న గాయాలు కూడా పెద్దగా మారతాయి. అంతేకాకుండా, గాయాల నుంచి ఎక్కువ కాలం రక్తస్రావం జరుగుతుంది.



## చపాతీలు ఇలా తింటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది

చపాతీని చాలా మంది డైట్‌లో తింటారు. వీటిని అన్నం బదులు ఎక్కువగా తింటారు. డైట్ చేసినప్పుడు మాత్రమే కాదు, షుగర్ ఉన్నప్పుడు కూడా వీటిని తింటారు. అయితే, మనం తయారుచేసే చపాతీలను మరింత హెల్దీగా చేయాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలా చపాతీలను తినాలో కూడా తెలిసి ఉండాలి. పూర్తి వివరాలు తెలుసుకోండి.

**గోధుమ పిండి:** చపాతీలను ఎక్కువగా గోధుమలతో చేస్తారు. అయితే, నేడు చాలా రెడీమేడ్ మిక్స్‌లు వస్తున్నాయి. అలా కాకుండా స్వచ్ఛమైన గోధుమలతో మీరే పిండిని పట్టించి తయారు చేయడం మంచిది. దీని వల్ల మంచి ఫైబర్, పోషకాలను ఉన్న పిండితో చపాతీ చేసుకున్న వారవుతారు.

**కూరలు:** అయితే, చాలా మంది కూడా చపాతీలను డైట్‌లో తింటారు. కూరల విషయానికొస్తే ఎక్కువగా నూనె వాడతారు అలా కాకుండా వీటిని సలాడ్స్‌తో తింటే చాలా మంచిది.

**చికెన్ సలాడ్:** చికెన్ అంటే అందరికీ ఇష్టమే. వీటిని హెల్దీగా చేస్తే మరీ మంచిది కదా. అందుకోసం ముందుగా చికెన్‌లో ఉప్పు, పసుపు, ఎండుమిర్చి వేసి ఉడికించాలి. దీని తర్వాత బోన్స్ తీసి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. ఇందులో శనగల మొలకలు, ఉల్లిపాయ తరుగు, క్యారెట్, టమాట, ఉడికించిన మొక్కజొన్నలు, పాలకూర వేసి బాగా కలపాలి. ఇందులో ఉప్పు, ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. కావాలంటే నల్ల మిరియాల పొడి కూడా వేయొచ్చు. దీన్ని చపాతీతో ఎంజాయ్ చేయడమే.

**వంకాయ సలాడ్:** ముందుగా ఇందుగా రెండు వంకాయలని తీసుకని కాల్చండి. టమాటలు, చిన్న ఉల్లిపాయలు కూడా కాల్చండి. అయితే, కాలాక వీటిని పీల్ తీసి వాటిని చిన్న ముక్కలుగా కోయండి. ఇందులో పచ్చి మిర్చి ముక్కలు లేదా కారం వేయండి, రుచికి సరిపడా ఉప్పు, ఉల్లిపాయ తరుగు వేసి బాగా కలపండి. అంతే హెల్దీ సలాడ్ రెడీ అయినట్లే.

**చపాతీలు తింటే బరువు తగ్గడం:** అయితే, ఓ విషయం గుర్తుపెట్టుకోవాలి. చపాతీలు తినడం కూడా అన్నంతో సమానమే. అందుకే ఎక్కువ తినకూడదు. చపాతీల్లో ఫైబర్ ఉంటుంది. కానీ, గ్లైసెమిక్ ఇండెక్స్ గోధుమల్లోనే ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, జాగ్రత్త అవసరం.

# విశాఖలో మేక్ మై ట్రిప్ సంస్థ ఏర్పాటు భేష్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ టూరిజం యాప్ మేక్ మై ట్రిప్ అధునాతన స్టోర్ ప్రారంభించారు. ఈ మేరకు రామ్ నగర్ లయన్స్ క్లబ్ దగ్గర గల వుడా కాంప్లెక్స్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ కార్యాలయాన్ని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది.

ఏపీ టూరిజం డెవలప్మెంట్‌లో భాగంగా నూతన ట్రావెల్ ప్యాకేజీలు విదేశీ పర్యటనల సమాచారం గురించి ఆయన మాట్లాడారు. విశాఖకు ఇది ఒక కొత్త సౌకర్యం వచ్చింది. మేక్ మై ట్రిప్ ద్వారా విశాఖ ప్రజలు ఆన్లైన్ తో పాటుగా ఇప్పుడు ఆఫ్ లైన్ విధానంలో కూడా టూర్స్ బుకింగ్ చేసుకునే సౌలభ్యం వుందన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలు, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ప్రాంతీయ కార్యాలయం విశాఖలో ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. విశాఖలో జరిగిన సమ్మిట్స్ ద్వారా విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి అన్నారు.

పర్యాటకులకు విశాఖ ఎంతో అనుకూలం అన్నారు. విశాఖ దేశంలోనే 9వ సంపన్న నగరం. భోగాపురం వద్ద అంతర్జాతీయ ఎయిర్ పోర్టు రానుంది అని పేర్కొన్నారు. ఈ సంస్థ కార్యకలాపాలు విజయవంతం అవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, మేక్ మై ట్రిప్ సంస్థ ఎంతో ప్రాచుర్యం గల సంస్థ అని గుర్తు చేశారు. ఆఫ్ లైన్ విధానంలో కూడా బుకింగ్స్ కోసం విశాఖలో కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

టూరిజం బాగా అభివృద్ధి చెందిన తరుణంలో ఇటువంటి సంస్థలు ఎంతయినా అవసరం అన్నారు.

సంస్థ ఫ్రాంచైజీ కార్యాలయం మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ ఆకార్, మాట్లాడుతూ, విశాఖలో కార్యకలాపాలు నిర్వహించే అవకాశం రావడం తమ అదృష్టం అన్నారు.

గత ఐదేళ్లలో ట్రావెలింగ్ పెరిగింది. విజయ నగరం జిల్లా భోగాపురం ఎయిర్ పోర్టు వస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయ విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తాయి అని పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ విమాన సర్వీసులు కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, వెళ్లాల్సి వస్తుంది. ఇక నుంచి త్వరలోనే భోగాపురం ఎయిర్ పోర్టు ద్వారా నేరుగా అమెరికా, దుబాయ్, ఇంగ్లాండ్ తదితర విదేశాలకు హాలిడే ప్యాకేజీ ద్వారా టూర్స్ బుకింగ్ వుంటుంది అన్నారు.

విదేశాల్లో తమ సంస్థ ప్రతినిధులు అక్కడ షాపింగ్, సైట్ సీయింగ్ కోసం పూర్తి సహకారం అందిస్తారు. ఆఫ్ లైన్ బుకింగ్ వలన కుటుంబ సభ్యులు అవసరాలకు అనుగుణంగా ట్రావెల్ ప్యాకేజీ బుకింగ్స్ చేసుకునే అవకాశం వుంటుంది. ప్రపంచంలో 176 దేశాలకు టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

మేక్ మై ట్రిప్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ మనీష్ భారతి మాట్లాడుతూ, మేక్ మై ట్రిప్ సంస్థకు విశాఖలో ఇదే తొలి బ్రాంచ్ అని తెలిపారు. విదేశాల్లో ప్రజల ట్రిప్స్ విజయవంతంగా జరిగేలా సంస్థ సహకారం వుంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో మేక్ మై ట్రిప్ అధికారి వైభవ్, విశాఖ బ్రాంచ్ మేనేజర్ బబిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీనివాసునికి కళ్యాణంగావించారు. సోమవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ వెంకటేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా కళ్యాణం చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం జిల్లా కేంద్రంగా నిర్వహించిన యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో పరీక్ష జరగ్గా సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున పర్యవేక్షించారు. ఈ క్రమంలో కృష్ణా కాలేజీ, ఎంవీపీ కాలనీలోని గాయిత్రీ కాలేజీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. మొత్తం 9,735 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 4,677 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా రెవెన్యూ అధికారి, లైజన్ అధికారులు, ఇతర అధికారులు పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మా ఉద్యోగాలకు భద్రత కల్పించండి

### - ఎమ్మెల్యే పంచకర్లకు వినతి



పరవాడ:(విశాఖ సమాచారమ్): గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న తమ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కాపాడాలని కోరుకుంటూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును సిబ్బంది కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. నూతనంగా ఏర్పడిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ద్వారా ప్రభుత్వ మద్యం దుకాణాలను ఎత్తివేసి పాత విధానం ప్రకారం టెండర్లు పిలుస్తారనే ప్రచారం జరుగుతుందని, ఇదే జరిగితే డిగ్రీలు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు లేక కుటుంబాన్ని పోషించుకోవడానికి దొరికిన ఉద్యోగాన్నే గత ఐదు ఏళ్ళుగా జాగ్రత్తగా నిర్వర్తించుకుంటున్న తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మొత్తం మీద మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్ వైజర్లు, సేల్స్ మెన్లు, వాచ్ మెన్‌లు కలిపి సుమారు 20 వేల మంది ఈ నూతన విధానం వల్ల నిరుద్యోగులు అవుతారని వారు వాపోయారు. కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి తాము విధులు నిర్వహించామని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు తర్వాత ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తగిన న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విశాఖను పచ్చని నందనవనంగా తీర్చిదిద్దుదాం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖను పచ్చని నందనవనంగా తీర్చిదిద్దుదాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. పట్టాభిరెడ్డి తోటలో సోమవారం ఉదయం పట్టాభిరెడ్డి గార్డెన్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పర్యావరణ మాసోత్సవాలలో బాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూగోళం మీద సమస్త జీవరాశినీ కాపాడవలసిన బాధ్యత మానవాళిదే అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భూమిని మనమే కాపాడుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారిత పంటలు పండించిన ఆహారాన్నే ఆరగించాలన్నారు. ప్రతి ఏటా నిర్వహించబడుతున్న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఐక్యరాజ్యసమితి సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) యొక్క పర్యావరణ కోణాల మీద పురోగతిని ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 150 దేశాలు పాల్గొంటాయన్నారు. మన విశాఖపట్నంలో అమలవుతున్న ఎకో వైజాగ్‌లో భాగంగా మొక్కలు నాటి, పెంచి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది నుండి ప్రతి సంవత్సరం 500 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అందరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మీద అవగాహన కల్పించేందుకు కృషి చెయ్యాలి అని కోరారు.

సంస్థ కార్యదర్శి పి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పట్టాభి రెడ్డి తోట అనే పేరు నిలబెట్టేందుకు తమ ప్రాంతానికి చెందిన వారందరినీ కలిపి ఒక పథకం ప్రకారం పచ్చని తోటగా తీర్చి దిద్దుతామన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కోటేశ్వరరావు, కోశాధికారి గణేష్, సహాయం కార్యదర్శి సంతోష్, పలువురు విద్యార్థులు మాట్లాడారు.

## వైసిపి ఎమ్మెల్యేలకు టీడీపీలో నో ఎంట్రీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసిపి ఎమ్మెల్యేలు కొందరు టచ్‌లో ఉన్న మాట వాస్తవమే. కానీ వారిని చేర్చుకునే ప్రసక్తే లేదు. అని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్పష్టం చేశారు. ఆయన నగరంలోని రామ్ నగర్‌లో ఆదివారం ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. అద్భుతమైన పాలనను ఆంధ్ర ప్రజలు చూస్తారని ఆయన పేర్కొన్నారు.

మాటల ప్రభుత్వం కాదు చేతల ద్వారా చూపించేది కూటమి ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు బడా పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు అన్నారు.

దేశంలోనే విశాఖ 9వ సంపన్న నగరం అని ఆయన గుర్తు చేశారు. కాగా, విశాఖ పట్నం పర్యాటకంగా, అభివృద్ధి పరంగా మరో మైల్ రాయి చేరుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం కార్య నిర్వాహక, న్యాయ రాజధానులు అంటూ కాల యాపన చేసిందని విమర్శించారు. విశాఖ ఆర్థిక రాజధాని నగరంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రామకృష్ణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. జ్యేష్ఠ మాసం సోమవారం ఏకాదశి పర్వతం సందర్భంగా ఆలయ మండపంలో చింతామణి గణపతి దత్త క్షేత్రం ఆధ్వర్యంలో శ్రీ అనఘాష్టమి వ్రతం సామూహికంగా మహిళలచే వ్రతం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి కళ్యాణం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని తాడి గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి కళ్యాణం లో 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలాబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 84వ ఇంచార్జ్ నీలాబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జ్యేష్ఠమాసంలో తొలి ఏకాదశి రోజున తాడి గ్రామంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి కళ్యాణం అర్చక స్వాములు నిర్వహిస్తారని, గ్రామంలోని దంపతులు 101 జంటలు పాల్గొంటారని, గ్రామస్తులు ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకుంటారని నీలబాబు తెలిపారు.

# భీమిలికి లక్ష్మణ రేఖగా ఉంటా



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): "భీమిలి అభివృద్ధికే కాదు, నా వాళ్లకు ఏ సమస్య వచ్చినా లక్ష్మణ రేఖలా నిలబడతా" అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత విజయోత్సవ సభను భీమిలి మండలం అన్నవరం గ్రామం నుంచి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ తాను ముందు నుంచి అడుగుతున్న విధంగా రాష్ట్రం మొత్తం రీ సౌండ్ ఇచ్చేలా 92,401 ఓట్ల మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. తిరుగులేని విజయాన్ని భీమిలి ప్రజలకు అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. గత అయిదేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎన్ని కష్టాలు పడ్డారో తనకు తెలుసునని, మేం టిడిపి కార్యకర్తలమని కాలర్ ఎగరేసుకుని తిరగండని అన్నారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో గంటా రవితేజ, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, బీజేపీ భీమిలి ఇంచార్జీ రామానాయుడు, లక్ష్మణ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అధికారులు ప్రజలకు మేలు జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో రాష్ట్రంలో శాంతిభద్రతలను మెరుగుపరచి ప్రజలకు మంచి పరిపాలనను ఈ ప్రభుత్వం అందించడం జరుగుతుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అదృశ్యం కేసులపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. గ్రామాలలో సమస్యలు ముఖ్యంగా పంచాయతీ రాజ్, రోడ్లు మరియు భవనాలు, ఇరిగేషన్ శాఖలో ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించవలసినదిగా మంత్రి కోరారు. ముందుగా రాష్ట్ర హోం శాఖ మంత్రిగా నియమితులైన వంగలపూడి అనితను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కేవీ మురళి కృష్ణ, జిల్లా అధికారులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం నకిలీ యూనియన్‌లను అరికట్టాలి

### ప్రజాప్రతినిధులు, అధికారులు ఇలాంటి వారిని దూరం పెట్టాలి: ఏపీజేయూ

విజయవాడ, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వం మారినప్పుడల్లా ఏదో జర్నలిస్టు యూనియన్ పేర్లతో ఎవరికి వారు ఏడెనిమిది మంది కలసి ఏదో ఒక పేరుతో యూనియన్ అని చెప్పుకుంటూ యదేచ్ఛగా సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లి వృత్తి వ్యతిరేక కార్యక్రమాలకు పాలడుతూ ప్రజాప్రతినిధులకు, అధికారులకు తప్పు సమాచారం ఇవ్వటం పరిపాటిగా మారింది. ఇది గత ప్రభుత్వం దృష్టికి తెస్తే సచివాలయం ప్రవేశంలోకి అంక్షలు పెట్టటం జరిగింది. వాస్తవానికి యూనియన్ పవిత్రత, జర్నలిజం, జర్నలిస్ట్ ఎథిక్స్ తెలిసిన అసలు సిసలు పాత్రికేయులు ఎవరూ ఇలాంటి ఒకే పేరు పెట్టుకుని అస్తవ్యస్త చర్యలకు పాల్పడ్డారు.

తిరిగి కొత్తగా ప్రభుత్వం అధికారంలోనికి రాగానే అలాంటి చీటింగ్ వ్యక్తులు ఫలానా మంత్రికి శాలువా కప్పి దండలు వేయడానికి రమ్మని ఏదొక యూనియన్ పేరుపెట్టుకుని కొందరు ఔత్సాహకులను రమ్మని కోరటం, ఇలా చీటింగ్ చేసేవారిని నమ్మి వెళ్ళటం తిరిగి ఇప్పుడు మళ్ళీ ప్రారంభం అయింది.

సాక్షాత్తు ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవ యూనియన్ అయిన, 35 ఏళ్ళు సర్వీస్ వున్న మా ఏపీజేయూ యూనియన్ పేరుతో ఫలానా మంత్రి గారికి శాలువా, దండ వెయ్యటానికి ఉత్సాహం వున్నవారిని రమ్మని కోరుతూ సోషల్ మీడియాలో మా ఏపీజేయూ పేరుతో మేము ఎప్పుడు చూడని, మా యూనియన్‌లో కనీసం సభ్యత్వం కూడా లేని ఒకరిద్దరు వ్యక్తులు ఇచ్చిన పిలుపు వైరల్ అవుతోంది. అలాంటి వారు మరో పేరుతో లేదా సమీప పేరుతో యూనియన్ పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదు ఏకంగా ఏపీజేయూ పేరునే వాడటం దారుణం. 35 ఏళ్లుగా రాష్ట్రంలోనే రెండవ యూనియన్ పేరునే వాడుకుని ఇంట్రెస్ట్ ఉంటే కొందరిని రమ్మని పిలవటము ప్రజాప్రతినిధులను, అధికారులను మోసం చెయ్యటం. ఇలా ఏదో పేరు చెప్పి వచ్చే వారిని ప్రభుత్వం నిరోధించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అలాగే మా ఏపీజేయూ పేరుని దుర్వినియోగం చేస్తున్న వారిపై సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు సమాయత్తం అవుతున్నామని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.

వాస్తవానికి మేము పాత కమిటీ కాల వ్యవధి ముగిసినందున కమిటీ రద్దయింది. త్వరలో కొత్త కమిటీని ఎన్నుకునేందుకు గత శుక్రవారమే ప్రకటన విడుదల చేయటం జరిగిందని ప్రస్తుతం కన్వీనర్, లీగల్ అడ్వైజర్ మాత్రమే కమిటీ వేసేందుకు సన్నాహాలు చేస్తున్నాము. ఇలా మా ఏపీజేయూ పేరుని దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన తూర్పు కాపు విద్యార్థులకు పురస్కారాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా తూర్పు కాపు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి 550 మార్కులు పైన పొందిన తూర్పు కాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారం, స్కాలర్ షిప్ లను స్థానిక జివిఆర్ రెసిడెన్సి లో అందజేశారు . ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు , వైసిపి నేత మలసాల భరత్ ,82వ వార్డు కార్పొరేటర్ జాజుల లక్ష్మీ ప్రసన్న రమేష్ 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అనకాపల్లి తూర్పు కాపు సంఘ అధ్యక్షులు పలకా రాము, ఉషోదయ సంస్థల అధినేత రమణాజీ,సరస్వతి విద్యాసంస్థల అధినేత సుంకర శ్రీనివాసరావు ఇతర కాపు పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్య యొక్క అవశ్యకతను, ప్రతిభ ఎలా కనబరచాలి ,ప్రస్తుత విద్యా విధానంలో వచ్చిన మార్పులుకు అనుగుణంగా విద్యార్థులు సంసిద్ధులు కావాలని, సేవాభావం కలిగి ఉండాలని తెలియజేశారు. మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ మీ లక్ష్యానికి పదవ తరగతి మొదటి మెట్టు అని కాబట్టి మీ లక్ష్యసాధనకు అనుగుణంగా మెలగాలని ఎటువంటి సహాయము కావాలన్నా నేను ముందుండి అందిస్తానని తెలియజేశారు.

అనకాపల్లి తూర్పు కాపు సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం పేద విద్యార్థులను దత్తత తీసుకోవడం,సరైన విద్యా విధానానికి సలహాలు సూచనలు అందిస్తూ విద్యార్థులు యొక్క భవిష్యత్తుకు భరోసాగా ఉంటుందని తెలియజేశారు.

## ఘనంగా శ్రీ నాగ దుర్గమ్మ వార్షికోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న శ్రీ కనకదర్గమ్మ ఆలయం 25వ వార్షికోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని తెలుగుదేశం పార్టీ మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ జగదీశ్వరరావు అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు ఇచ్చిన అనంతరం దేవస్థానం చైర్మన్ బీశెట్టి తాతారావు కోశాధికారి బుద్ధ పెంటారావు వర్తక ప్రముఖులు సన్యాసినాయుడు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో కొట్ని రామకృష్ణ బొడ్డేడ మురళి బోడి వెంకటరావు విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్నంలోని లోటస్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని ఫాదర్స్ డే సందర్భంగా శ్రీ గౌరీ గ్రంథాలయం నందు ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటలు నుండి రక్తదాతలు శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వై డి ఎస్ మూర్తి, ఎష్లి గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ , కాండ్రేగుల వెంకటరమణ, మల్ల బాబు నాయుడు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విల్లూరి రాజేష్, కాండ్రేగుల జగన్నాధరావు, మూరిశెట్టి భాస్కర్ రావు, వేదరి సంతోష్, కోరుబిల్లి రేవంత్, ఆళ్ల ప్రభాత్, పెంటకోట సురేష్, పీలా నాయుడు, బీ శేటీ తిరుమల, ఇల్లూరి శ్రీమన్, ఆళ్ల సంతోష్. అప్పలనాయుడు, కర్రి గంగాధర్, సూరిశెట్టి నాగు 40 మంది పైగా ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నను సత్కరించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులైన నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ని ఆయన స్వగ్రహం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి బుద్ధుడు విగ్రహం అందజేసిన యువనాయకులు దాడి రత్నాకర్, కశింకోట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కాయల మురళి. ఈ కార్యక్రమం లో కుంద్రపు అక్కునాయుడు,,భీమవరం మాజీ సర్పంచ్ సత్తిబాబు ,, మేడిశెట్టి సన్యాసినాయిడు, రెడ్డి సూర్యనారాయణ, చిరికి చైతన్య, చింతి రాజునాయుడు పాల్గొన్నారు.

# నీట మునిగిన 295 బోటు

### ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫిషింగ్ హార్బర్లో జెట్టి నంబర్ 11 లో సముద్రం మింగేసిన 295 నంబరు గల బోటు కు నష్టపరిహారం అందేలా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ సోమవారం ఉదయం బోటు ఓనర్లు కోడ లక్ష్మమ్మ, ఎర్రన్న ను కలిసి రూ. 10,000లు తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయిస్ లేని మా మత్స్యకారులకు ముందుగా గుర్తొచ్చేది తానేనని, అందుకే తక్షణమే నీట మునిగిన ఘటన స్థలానికి రావడం జరిగిందన్నారు.

వేటకు సిద్ధం చేసుకుంటున్న బోటు పనులు ముగించుకుని రాత్రి ఇంటికి వెళ్లి ఉదయం తిరిగి రాగా సముద్రం మింగేసిన పరిస్థితి పట్ల దిక్కుతోచని కోడల లక్ష్మమ్మ ఎర్రన్న కు భరోసా కల్పించడానికి రావడం జరిగింది అన్నారు. నష్టపరిహారాన్ని అందేలా సమస్యను మత్స్య శాఖ జెడి దృష్టికి, కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఈ సందర్భంగా తెలి పారు. అనం తరం భాదిత కుటుంబ సభ్యుడు ఎర్రన్న మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ కి తమ కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో మత్స్యకార నాయకులు పి.సి అప్పారావు, మైలపల్లి మసెన్, గనగల్ల రామరాజు, కొండబాబు, అన్నెం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో యానాద్రి కాలువ పరిశీలన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన సమస్య అయిన యానాద్రి కాల్వలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయం నుండి సుమారు మూడు కిలోమీటర్లు మేర కాలినడకన ఆయన యానాద్రి కాలువలను పరిశీలించారు. త్వరలో వర్షాకాలం రాబోవుతున్నందున ఇప్పటినుండి కాలువలకు చేపట్టవలసిన పూడిక తీత పనులు మరియు మరమత్తులు గురించి మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, ఏఈ గణపతి రావులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. త్వరలో యానాద్రి కాలువను పూర్తిస్థాయిలో నిర్మించుటకు త్వరలో ప్రభుత్వ మునకు నివేదిక పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడ బొద్దపు శ్రీను, జనసేన సీనియర్ నాయకులు కె. నరేష్, లవుడు లోవరాజు, పిట్టా శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్ల నానాజీ, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు పప్పు ఈశ్వరరావు శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ స్కూల్ వసతి గృహాల సిబ్బందిని క్రమబద్ధీరించాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రవ్యాప్తంగా 134 ఆదర్శ పాఠశాలల వసతి గృహాల్లో పనిచేసే వార్డెన్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, వాచ్ మేన్ అప్కాస్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, రోజువారీ వేతనంతో పని చేస్తున్న సిబ్బందిని కాంట్రాక్ట్ లోకి మార్పు చేసి మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసి వేతనాలు పెంపుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్రసమితి సభ్యులు కోన లక్ష్మణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దాదాపు 1500 మంది రోజువారీ వేతనంతో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. .అనేక సంవత్సరాలనుండి పనిచేస్తున్న వీరిని తొలగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గత ప్రభుత్వం వీరి సమస్యలు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వీరికి వచ్చే వేతనాల వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వేతనాలు పెంపుదల చేసి ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని... హాస్టల్ లో సిబ్బంది సంఖ్యను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని కోరారు.

**రాష్ట్ర మంత్రి లోకేష్ కలిసిన ఏఐటీయూసీ నేతలు**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల లో పనిచేసే మిడ్ డే మిల్ వర్కర్స్, స్కావెంజర్స్, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళగిరి లోని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కార్యాలయం లోఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు ఆధ్వర్యం లో వినతిపత్రం సమర్పించడం జరిగింది అని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ తెలిపారు.

సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ పరిష్కారం చేస్తామని తెలిపారు అని లక్ష్మణ తెలిపారు.

# ప్రతీరైతుకు విత్తనాన్ని అందిస్తాం



**విజయనగరం:** ప్రతీ రైతుకు విత్తనాలను అందేలా చేస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గజపతినగరం మార్కెట్ యార్డులో ఆయన సోమవారం ప్రారంభించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులకు 1121 రకం వరి విత్తనాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు విత్తనాలకోసం ఎటువంటి ఇబ్బందీ పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులందరికీ విత్తనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు సైతం విత్తనాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా అవసరాలకు సరిపడేవిధంగా విత్తనాలను సమకూర్చాలని వ్యవసాయ శాఖను కోరారు. ఎరువులు, యూరియా కూడా పంపిణీకి సిద్ధంగా ఉందని, అవసరమైన వారు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు మంచి జరగాలని, పండించిన పంటకు తగిన ఆదాయం రావాలని ఆకాంక్షించారు. వర్షాలు కురుస్తున్నాయని, వాతావరణం వ్యవసాయానికి అనుకూలంగా మారిందని చెప్పారు. తాను మంత్రిగా పాల్గొన్న తొలి కార్యక్రమం రైతులకు మేలు చేసే కార్యక్రమం కావడం పట్ల మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు మాట్లాడుతూ, జిల్లాలో పంటల పరిస్థితిని వివరించారు. గత ఏడాది సుమారు 40వేల క్వింటాళ్ల విత్తనాలను రాయితీపై అందజేశామని తెలిపారు. ఈ ఏడాది 46వేల క్వింటాళ్లు అవసరమని గుర్తించామని, దీనిలో 32వేల క్వింటాళ్లు రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచామని, ఇప్పటికే సుమారు 7వేల క్వింటాళ్ల పంపిణీ జరిగిందని తెలిపారు. అదేవిధంగా సుమారు 23 వేల క్వింటాళ్ల ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని జెడిఏ తెలిపారు.

గజపతినగరం ఏడిఏ కె.మహరాజన్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో విత్తనాలు, ఎరువుల అవసరాలు, నిల్వ తదితర అంశాలను వివరించారు. రైతులు ఒన్ బి తీసుకువెళ్లి రాయితీపై విత్తనాలను పొందవచ్చునని, అదేవిధంగా కౌలు రైతులు సైతం తమ కౌలు గుర్తింపు కార్డుల ఆధారంగా రాయితీ విత్తనాలను పొందే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్‌డిఓ ఎ.సాయిశ్రీ, విజయనగరం ఏడిఏ నాగభూషణం, నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కమల్ బైద్‌కు సన్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని హెూటల్ కాకతీయలో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ జిల్లా 3020 అధ్యక్షుడు కృష్ణారావు జీ ఆధ్వర్యంలో ఈ ఏడాది చివరి సమావేశంలో విశిష్ట సేవలందించిన వార్షిక రోటేరియన్ కమల్ బైద్‌జిని ప్రత్యేకంగా సన్మానించారు! గత 35 ఏళ్లుగా కమల్ తన సేవలను అందిస్తున్నారు!

కమల్ బైద్జీ నగర్‌లో నిష్ణాతుడు! అతను రోటరీ క్లబ్‌తో మాత్రమే కాకుండా అనేక సేవా సంస్థలతో కూడా అనుబంధం కలిగి ఉన్నాడు. మరియు అన్ని సంస్థలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించారు. కమల్ జీ వందల కొద్దీ సన్మానాలు, అవార్డులు అందుకున్నారు. అతను ఎల్లప్పుడూ సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడు.

## పెదముసిడివాడలో గెడ్డ వాగు ఆక్రమణ




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడలో గెడ్డవాగు ఆక్రమణపై చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు మౌనం వీడలేదు. గ్రామ సర్పంచ్ ఇంటి ముందు సర్వే నెంబర్ 388లో గెడ్డ వాగు ఆక్రమణకు గురైంది. దీనిపై అనేక పిర్యాదులు కూడా ఉన్నాయి. అయితే గతంలో జిల్లా అధికారులు ఆక్రమణను తొలగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ అక్రమార్కులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు ఆక్రమణను తొలగించకుండానే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. అయితే ప్రస్తుతం ఆ హెచ్చరిక బోర్డు ను కూడా అక్రమార్కులు తొలగించారు. ఇన్చార్జి ఆర్.ఐకి, వీఆర్వోకి పిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకొని గెడ్డ వాగులో ఆక్రమణను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఈనెల 17 18 19 తేదీలలో గవరపాలెం కనక దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా బోగాపురపు వెంకటరమణ (బాబు) అధ్వర్యంలో ఆలయ సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 17, 18 ,19 తేదీల్లో ఘనంగా నిర్వహింపబడతాయని ఆలయ వ్యవస్థాపకులు పి.వి రమణ తెలిపారు. సోమవారము దుర్గా మల్లేశ్వర స్వామి వారి పెళ్లిరాట ఆలయ మండపంలో ఘనంగా జరిగింది. కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో సోమవారం ఉదయం నిర్వహించి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి పెళ్లి రాట వేశారు.అమ్మవారి పెళ్ళిరాట పూజలో కూర్చున్న దంపతులు పాలమరశెట్టి వెంకటప్పారావు వాణి, బుద్ధ సంతోష్ హేమ, పాలిమేర శ్రీను జయ దంపతులు....ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొణతాలను సత్కరించిన నూకాంబిక దేవస్థానం సిబ్బంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణలోని, రింగ్ రోడ్డులో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులుగా అఖండ విజయం సాధించిన అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ని అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం సహాయ కమిషనర్ కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ సంధర్భంగా రామకృష్ణ. విజయానికి తన వంతు కృషి చేసిన మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ను కూడా దేవస్థానం చైర్మన్ సిబ్బంది సత్కరించారు.

# సినిమా



## పుష్ప 2.. ఇంకా ఎందుకు ఆగుతున్నారంటే!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నుంచి రాబోయే మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ పుష్ప ది రూల్ షూటింగ్ స్టేజ్ లో ఉంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రాన్ని సుకుమార్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తున్నారు. పుష్పకి సీక్వెల్ గా సిద్ధమవుతోన్న చిత్రం కావడంతో దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. కచ్చితంగా పుష్ప ది రూల్ మూవీతో వెయ్యి కోట్ల కలెక్షన్ మార్క్ ని అందుకోవాలని మైత్రీ మూవీ మేకర్స్ గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా ఇంకా షూటింగ్ దశలో ఉంది. పెర్ఫెక్షన్ కి మారుపేరైన సుకుమార్ పుష్ప ది రూల్ చిత్రాన్ని చాలా ప్లాన్డ్ గా చేస్తున్నారు. కచ్చితంగా హిట్ కొట్టాలనే కసితో అవుట్ పుట్ రెడీ చేసే పనిలో ఉన్నారు. ఆగష్టు 15న ఈ మూవీ రిలీజ్ చేయాలని అనుకున్నారు. అయితే ఆ డేట్ కి రిలీజ్ సాధ్యం కాకపోవచ్చనే మాట వినిపిస్తోంది. దీనికి కారణం పూరి జగన్నాథ్ డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ ఆగష్టు 15న ఎనౌన్స్ చేయడమే. అయితే మైత్రీ మూవీ మేకర్స్ మాత్రం రిలీజ్ డేట్ వాయిదాపై ఎలాంటి అఫీషియల్ ప్రకటన ఇవ్వలేదు. దీనికి కారణం సుకుమార్ నుంచి స్పష్టత రాకపోవడమే అని తెలుస్తోంది. ఎట్టి పరిస్థితిలో 40 రోజుల్లో మూవీ షూటింగ్ మొత్తం కంప్లీట్ చేయాలని సుకుమార్ టార్గెట్ గా పెట్టుకున్నారంట. దీనికోసం ఏకంగా మూడు యూనిట్స్ వర్క్ చేస్తున్నాయంట. మారేడుమల్లిలో కొన్ని కీలక సీక్వెన్స్ ని చిత్రీకరిస్తున్నారంట. టీమ్ మొత్తం పూర్తి స్థాయిలో హార్డ్ వర్క్ చేస్తున్నారంట. విశ్రాంతి తీసుకోకుండా షూటింగ్ కంప్లీట్ చేయడంపైన దృష్టి పెట్టారంట. అనుకున్న టైం లోపు కంప్లీట్ అయితే ముందు ఫిక్స్ చేసినట్లుగానే ఆగష్టు 15కి రిలీజ్ చేసే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఒక వేళ షూటింగ్ ఆలస్యం అయితే క్రిస్మస్ కి పుష్ప ది రూల్ ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నారంట. ఎంత విశ్రాంతి లేకుండా పని షూటింగ్ చేసిన కూడా పోస్ట్ ప్రొడక్షన్ లో కూడా సుకుమార్ ప్రత్యేక ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది. క్వాలిటీ అవుట్ పుట్ అనుకున్నట్లు రావడానికి మరికొంత సమయం తీసుకున్న ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. పుష్ప మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ రిలీజ్ ముందు రోజు వరకు జరిగిందనే సంగతి అందరికి తెలిసిందే.




## టాలీవుడ్ క్రేజీ సినిమాలు.. గెట్ రెడీ!











తెలుగు ఇండస్ట్రీలో జూన్ నుంచి పాన్ ఇండియా సినిమాల పండగ మొదలుకాబోతోంది. ప్రతి నెల ఒక పాన్ ఇండియా మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. మొదటి అర్ధ సంవత్సరం తెలుగు సినిమాలు పెద్దగా ప్రభావం చూపించలేదు. థియేటర్స్ కి జనాలు రావడమే కష్టంగా మారిపోయింది. అయితే ఇకపై అలా ఉండకపోవచ్చనే మాట వినిపిస్తోంది. దీనికి కారణం పెద్ద సినిమాలు రిలీజ్ కి వస్తూ ఉండటమే. జూన్ నెలలో చూసుకుంటే డార్లింగ్ ప్రభాస్ పాన్ వరల్డ్ మూవీ కల్కి 2898ఏడీ థియేటర్స్ లోకి రాబోతోంది. జూన్ 27న వరల్డ్ వైడ్ గా ఈ మూవీ రిలీజ్ కాబోతోంది. మోస్ట్ అవైటెడ్ టాలీవుడ్ సినిమాగా కల్కి 2898 ఏడీ ఉంది. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన ట్రైలర్ విపరీతంగా కనెక్ట్ కావడంతో హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మూవీగా కల్కి 2898 ఏడీ ఉండబోతోంది. ఇక ఆగష్టులో పూరి జగన్నాథ్, రామ్ పోతినేని కాంబినేషన్ మూవీ డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ కానుంది. ఆగష్టు 15న డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. పాన్ ఇండియా రేంజ్ లోనే ఈ సినిమా కూడా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ మూవీ వస్తూ ఉండటం విశేషం. ఈ చిత్రంతో సంజయ్ దత్ టాలీవుడ్ లో ప్రతినాయకుడిగా పరిచయం అవుతున్నాడు. సెప్టెంబర్ 27న యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర రిలీజ్ కాబోతోంది. కొరటాల శివ దర్శకత్వంలో హై వోల్టేజ్ యాక్షన్ ప్యాక్డ్ చిత్రంగా దేవర మూవీ ఉండబోతోంది. పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కాబోయే ఈ సినిమాపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొని ఉంది. దేవర మూవీతో జాన్వీ కపూర్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ నుంచి రాబోయే సినిమా కావడంతో ఫ్యాన్స్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో సిద్ధమవుతోన్న మూవీ NBK109. ఈ మూవీ అక్టోబర్ 11న దసరా కానుకగా రిలీజ్ చేస్తారంట. దిల్ రాజు బ్యానర్ లో శంకర్ షణ్ముగం తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఈ చిత్రంలో డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నారు. క్రిస్మస్ కానుకగా ఈ మూవీ రిలీజ్ అవ్వొచ్చని టాక్. అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న పుష్ప ది రూల్ కూడా క్రిస్మస్ డేట్ ని కన్ఫర్మ్ చేసుకునే ఛాన్స్ ఉందట. అదే జరిగితే గేమ్ చేంజర్ వాయిదా పడొచ్చు. ఈ ఏడాది ఆఖరున డిసెంబర్ లో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందంట. అయితే పవన్ కళ్యాణ్ డేట్స్ ఇస్తేనే మూవీ డిసెంబర్ లో రిలీజ్ కి అవకాశం ఉంటుంది. లేదంటే వాయిదా పడొచ్చు.

## అడివి శేష్ ఇంకెన్నాళ్లు ఈ వెయిటింగ్..?



చేసేది లిమిటెడ్ బడ్జెట్ సినిమాలే అయినా తెలుగు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో తాను కూడా ఉన్నానని తన సినిమాల ద్వారా చెబుతున్నాడు అడివి శేష్. కెరీర్ మొదట్లో అతను రాసి డైరెక్ట్ చేసి నటించిన సినిమాలను ఎవరు పట్టించుకోలేదు. కానీ ఎప్పుడైతే అతను స్టార్ సినిమాల్లో నటించి ఒక గుర్తింపు తెచ్చుకున్నాడో అప్పటి నుంచి ఆడియన్స్ లో అతని సినిమాల మీద ఫోకస్ ఏర్పడింది. క్షణం తో అడివి శేష్ సినిమాల గురి కుదిరింది. ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించడంతో అతని సినిమా అంటే చాలు ఆడియన్స్ అంతా అలర్ట్ అవుతున్నారు. ఐతే సినిమాలు ప్రేక్షకులను మెప్పించాలంటే వాటిని కాస్త టైం తీసుకుని తీయాల్సి ఉంటుంది. అందుకే 2022 లో మేజర్, హిట్ 2 సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అడివి శేష్ రెండేళ్లు అవుతున్నా ఇంకా తన నెక్స్ట్ సినిమాను రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం రెండు భారీ సినిమాలను సెట్స్ మీద ఉంచిన అడివి శేష్ ఆ రెండు అప్డేట్స్ విషయంలో కూడా ఆడియన్స్ ని డిజప్పాయింట్ చేస్తున్నాడు. అడివి శేష్ హీరోగా సూపర్ హిట్ మూవీ గూఢచారికి సీక్వెల్ గా జి 2 సినిమా వస్తుంది. ఈ సినిమాను వినయ్ కుమార్ డైరెక్ట్ చేస్తున్నారు. తెలుగు తెర మీద అసలు సిసలైన స్పై థ్రిల్లర్ ని చూపిస్తూ ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తున్న అడివి శేష్ జి2 తో మరో అదిరిపోయే ప్రాజెక్ట్ తో వస్తున్నాడు. ఇక దీనితో పాటుగా డెకాయిట్ అంటూ మరో సినిమా చేస్తున్నాడు అడివి శేష్. శానీల్ డియో డైరెక్ట్ చేస్తున్న డెకాయిట్ సినిమా కూడా డిఫరెంట్ అటెంప్ట్ గా రాబోతుంది. ఈ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ రెండు సినిమాలతో బిజీగా ఉన్న అడివి శేష్ అవుట్ పుట్ తనకు సాటిస్ఫైడ్ అనిపించినప్పుడే రిలీజ్ అంటున్నాడు. అయితే జి2, డెకాయిట్ రెండిటిలో ఒక సినిమా మాత్రం 2025 సంక్రాంతికి రిలీజ్ ప్లాన్ ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాదు ఈ రెండు సినిమాల బడ్జెట్ కూడా 150 కోట్ల దాకా పెడుతున్నారట. ఆడియన్స్ ఎంత వెయిట్ చేస్తున్నా సరే అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్న విధంగా పూర్తయ్యే దాకా రిలీజ్ చేసేది లేదని అడివి శేష్ ఫిక్స్ అయ్యాడు. కచ్చితంగా ఈ ప్లానింగ్ సినిమా ఫలితానికి ఎంతో సపోర్ట్ చేస్తుందని చెప్పొచ్చు.

## ఆరు ఏళ్లలో పాతిక ఎలా కొట్టావ్ భయ్యా...!



ఒకప్పుడు స్టార్ హీరోలు ఏడాదికి అయిదు పది సినిమాలు చేసిన దాఖలాలు ఉన్నాయి అంటూ వార్తల్లో చూడటం తప్ప ఈతరం హీరోలు అందుకోసం మినిమం ప్రయత్నిస్తున్న దాఖలాలు కూడా లేవు. అలాంటి సమయంలో ఒక్కరు ఇద్దరు మాత్రం ఏడాదికి రెండు మూడు సినిమాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సినిమా మేకింగ్‌కి పెరిగిన ఖర్చుల నేపథ్యంలో హీరోలు ఒకేసారి ఎక్కువ సినిమాలు చేసేందుకు ముందుకు రావడం లేదు. మరో వైపు దర్శక నిర్మాతలు కూడా ఒకేసారి చాలా సినిమాలను రూపొందించేందుకు ధైర్యం చేయడం లేదు. అయితే విజయ్ సేతుపతి వంటి వారు మాత్రం ఏడాదికి అటు ఇటుగా అర దజను సినిమాలు లాగిస్తున్నారు. ముఖ్యంగా విజయ్ సేతుపతి సినిమాల జోరు చూస్తూ ఉంటే ఆశ్చర్యంగా ఉంది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఏడాదికి అయిదు పది సినిమాలు చేయడం అంటే మామూలు విషయమే. కానీ హీరోగా, విలన్ గా ఇంకా ముఖ్య పాత్రల్లో నటిస్తూ ఎక్కువ సినిమాలు చేస్తున్న ఘనత కేవలం విజయ్ సేతుపతికే దక్కింది. హీరోగా ఒక వైపు వరుస సినిమాలు చేస్తూ మరో వైపు ఇతర పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ మధ్య కాలంలో విజయ్ సేతుపతికి దక్కిన పాన్ ఇండియా గుర్తింపు కారణంగా అన్ని భాషల్లో కూడా సినిమా ఆఫర్లు వస్తున్నాయి. గడచిన ఆరు ఏళ్లలో ఏకంగా పాతిక సినిమాలు చేసి అరుదైన ఘనత దక్కించుకున్నాడు. తాజాగా విజయ్ సేతుపతి 50 సినిమాలు పూర్తి చేసుకున్నాడు. తక్కువ సమయంలోనే పాతిక సినిమాలను చేయడం ద్వారా హాఫ్ సెంచరీ కి చాలా త్వరగా చేరవ అయ్యాడు. విజయ్ సేతుపతి జోరు చూస్తూ ఉంటే 2030 రాక ముందే సెంచరీ కొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంత స్పీడ్ గా సినిమాలు ఎలా చేస్తున్నావు భయ్యా అంటూ ఆయన సన్నిహితులు ఇండస్ట్రీ వర్గాల వారు కూడా అంటూ ఉంటారట. ఆయన జోరుకు ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ప్రేక్షకులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఏదో చేసేస్తున్నాం అన్నట్లుగా కాకుండా మంచి సినిమాలను చేయడం ద్వారా అందరి అభిమానం దక్కించుకుంటున్నాడు.

## తడి అందాలతో ఆర్జీవీ శారీ గర్ల్.. వేరే లెవెల్!



వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అంటే డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ పేరును టక్కున చెప్పేస్తారు. అయితే నార్మల్ అమ్మాయిలను కూడా స్టార్ సెలబ్రిటీలను చేయగల సత్తా ఆర్జీవీకి ఉంది. అప్సర రాణి, శ్రీ రాపాక, ఇనయ సుల్తానా, అషు రెడ్డి, అరియానా గ్లోరీతో పాటు ఇంకెందరో ఆయన వల్లే లైమ్ లైట్ లోకి వచ్చారు. ఒక్కసారిగా మంచి పాపులారిటీ దక్కించుకున్నారు. అయితే ఆమధ్య తనకు శారీ గర్ల్ అంటూ ఒక అమ్మాయి నచ్చిందని ఆర్జీవీ చెప్పిన విషయం తెలిసిందే. ఫోజ్ తనతో సినిమా కూడా తీయాలని ఉందని చెప్పారు. కొన్ని రోజుల క్రితం అనుకున్నట్లే.. మూవీ కూడా అనౌన్స్ చేశారు. ఆమె పేరు శ్రీ లక్ష్మీ సతీష్ కాగా.. ఆరాధ్య దేవిగా మార్చేశారు. శారీ గర్ల్ పేరుతోనే మూవీ కూడా చేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్జీవీ డెన్ ప్రొడక్షన్ లో రూపొందుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేసి ఓ రేంజ్ లో పొగడ్తలు కురిపించారు. అఘోష్ వైష్ణవ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఆర్జీవీ నిర్మిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ఆరాధ్య దేవి ఫస్ట్ లుక్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అమ్మడి గ్లామర్ కు అంతా ఫిదా అయిపోయారు. ఇప్పుడు మరో అప్డేట్ ఇచ్చారు ఆర్జీవీ. ఈ సినిమా నుంచి సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఆరాధ్య దేవి తన పార్టనర్ తో వాటర్ కింద డ్యాన్స్ చేస్తున్న వీడియోను జూన్ 18వ తేదీన సాయంత్రం 5 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఆ సందర్భంగా ప్రోమో కూడా షేర్ చేశారు. అందులో ఆరాధ్య దేవి వేరే లెవెల్ లో ఉంది. వైట్ బాటమ్ అండ్ రెడ్ బ్లౌజ్ లో జలపాతం కింద డ్యాన్స్ చేస్తూ కనిపించింది. ఎద అందాలతో సెగలు పుట్టిస్తోంది. ఓ రేంజ్ లో ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ కుర్రాళ్లను మైమరపిస్తోంది. తడి అందాలతో సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. అమ్మడు మాస్టర్ పీస్ అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సాంగ్ అదిరిపోనుందని చెబుతున్నారు.

కేరళకు చెందిన శ్రీ లక్ష్మీ సతీష్ ను రీల్స్ లో తొలుత చూశారు రామ్ గోపాల్ వర్మ. ఆ తర్వాత ఆమె ఎవరో చెప్పాలని నెటిజన్లను అడిగారు. అదిరిపోయే ఫోటో షూట్స్ చేసిన ఆమె గురించి తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. చివరకు ఆమె ఎవరో తెలుసుకుని సంప్రదించారు. అనంతరం సినిమా చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఇప్పుడు సాంగ్ ను విడుదల చేస్తున్నారు. మరి ఈ భామ ఫేట్ ఎలా ఉంటుందో చూడాలి.

# విజయవాడ - ముంబై రోజువారీ నాన్‌స్టాప్ విమానం ప్రారంభం



**విజయవాడ, (పీఐబీ):** ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పుడు విజయవాడను ముంబైతో నేరుగా వాయు అనుసంధానం చేసినట్లు ప్రకటించింది. ఎయిర్ ఇండియా 15.06.2024 తేదీ మొదలు ఎ-320 విమాన ప్రయాణంతో ముంబై-విజయవాడ రోజువారీ నాన్‌స్టాప్ విమానాలను ప్రారంభించింది. ఈ విమానంలో 180 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. ముంబై నుంచి సాయంత్రం 3.55 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకునే ఈ విమానం విజయవాడ నుంచి రాత్రి 7.10 గంటలకు బయలుదేరి రాత్రి 9.00 గంటలకు ముంబై చేరుకుంటుంది. ముంబైకి ఈ రోజువారీ నాన్‌స్టాప్ ఫ్లైట్ ప్రారంభంతో విజయవాడ పొరుగు జిల్లాల విమాన ప్రయాణికుల చిరకాల ఆకాంక్ష, అవసరం నెరవేరింది. ఇది విజయవాడను భారతదేశంలోని పశ్చిమ భాగానికి అనుసంధానించడమే కాకుండా అమెరికా, యూరప్, మధ్య ప్రాచ్య దేశాలకు అంతర్జాతీయ మార్గాలను తెరుస్తుంది.

ఈ సందర్భంగా గౌరవనీయులైన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు విజయవాడ-ముంబై సెక్టార్‌లో కొత్త విమాన సర్వీసుకు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ విమానాశ్రయం నుంచి భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు విదేశాలకు విమాన అనుసంధనతను మెరుగుపరచడానికి తన మద్దతును హామీగా ఇచ్చారు.

మొదటి ప్రయాణ టికెట్టును ప్రయాణికుడికి వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి విజయవాడ విమానాశ్రయంలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత రెడ్డి, సీఏసీఓ వెంకట రత్నం, ప్రాజెక్ట్ ఇంచార్జి వి. రామాచారి, ఎయిర్ ఇండియా స్టేషన్ మేనేజర్ పార్థసారథి, ఇతర విభాగాధిపతులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి మీరే



ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌తో సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నారా చంద్రబాబు మాట్లాడుతూ నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించాం. సమర్థంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గర చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుండి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా, ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుండి పార్టీ మెంబర్‌షిప్ డ్రైవ్ కూడా పున:ప్రారంభించాలి. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పని చేసిన కార్యకర్తల్ని నియమించి గౌరవించాలి. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. నాకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి క్షణం కార్యకర్త నుండి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి. కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ యాక్టివేట్ చేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో ఒక రోజు కనీసం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండబోతున్నారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అధినాయకత్వం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఏం కావాలన్నా అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని నారా లోకేశ్ తెలిపారు.

పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్టబడతానని, సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. కష్టబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# ఎపి జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడ ఛాంబర్ హాల్‌లో యూనియన్ ఎన్నికల అధికారి మరియు సీనియర్ లీగల్ అడ్వయిజర్ వై.నాగభూషణ రావు నేతృత్వంలో జరిగింది.

ఈ సందర్భంగా నూతనముగా ఎంపికైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో పాటు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రిగా నియమితులైన కొలుసు పార్థ సారధితో సహా మంత్రి మండలి సభ్యులు అందరికి అభినందనలు తెలపటం జరిగింది.

అనంతరం 2024 - 2026కి ఈ క్రింది రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.

**నూతన కార్యవర్గం**

గౌరవాధ్యక్షులుగా మండలి బుద్ధప్రసాద్, శాసనసభ్యులు (అవనిగడ్డ), అధ్యక్షులుగా జాలే వాసుదేవ నాయుడులి (నెల్లూరు), ప్రధాన కార్యదర్శిగా చలాది పూర్ణచంద్ర రావు, (మచిలీపట్టణం) సీనియర్ ఉపాధ్యక్షులుగా ఎన్ ఎస్. వెంకట రమణ (తిరుమల) ఉపాధ్యక్షులుగా పెంటపాటి రాజారాజమహేంద్రవరం మిడతా చలపతి (అనంతపురం) అదనపు ప్రధాన కార్యదర్శిగా జి ఎన్ రావు (పండుబాబు) (అమలాపురం) ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. నాగరాజు (తాడేపల్లిగూడెం), కోశాధికారిగా ఆర్ డి ప్రసాద్ (మచిలీపట్టణం) కార్యదర్శులుగా వై శ్రీకాంత్ (తిరుపతి ) పూజారి వెంకట రమణ (అమరావతి, తుళ్లురు), జాయింట్ సెక్రటరీ గా అల్లం రంగనాయకులు (కడవ నేదురుమిల్లి హరనాథ్ రెడ్డి (నెల్లూరు) లతో పాటు కార్యవర్గ సభ్యులుగా పసుపులేటి రాజశేఖర్, తేళ్ల సందీప్ లతో పాటు మరో ముగ్గురు సభ్యులు ఎంపికయ్యారు..

ఈ సందర్భంగా వాసుదేవ నాయుడు. పూర్ణచంద్ర రావులు మాట్లాడుతూ వరుసగా మూడవసారి ఏపీజేయూ గౌరవ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ మన వెనక వుండి నడిపిస్తున్న ప్రముఖ సంపాదకులు (గాంధీ క్షేత్రం పత్రిక మరియు మాజీ మంత్రి, ఎం ఎల్ ఏ శ్రీ మండలి బుద్ధప్రసాద్‌కి యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఏపీజేయూని 1989 లో ప్రారంభించినప్పటి నుండి ఆనాటి ప్రారంభ సభకు ఆనాటి కేంద్ర మంత్రులు జి. వెంకటస్వామి, ఉత్తంభాయ్ పటేల్ లను హుటాహుటిన ఢిల్లీ నుండి అతిథులుగా తీసుకువచ్చిన మచిలీపట్టణం, ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ కావూరు సాంబశివ రావు గారు యూనియన్ స్థాపించిన వాటి నుండి 15 ఏళ్ల పాటు యూనియన్ గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించి, వారు అందించిన చేయుతకు గాను వారికి త్వరలో ఏపీజేయూ 35 సంవత్సరాల సందర్భంగా జరుపుకునే మహాసభలో వారికి మనవంతు భారీ సత్కారం చెయ్యాలని తీర్మానించటం జరిగింది. అదే రోజు యూనియన్ తొలి నుండి అంటే 35 సంవత్సరాలుగా అండదండలు అందించిన శ్రేయోభిలాషులకు కూడా సత్కారములు చేసేందుకు తీర్మానించటం జరిగింది.

యూనియన్ కమిటీలో ఇంకా ఇద్దరు కార్యవర్గాన్ని నియమించుకునే వీలున్నందున కమిటీ నిర్ణయం ప్రకారం తరువాత నియమించటం జరుగుతుందని వాసుదేవరావు నాయుడు పూర్ణచంద్రరావులు తెలియజేశారు.



జాలే వాసుదేవనాయుడు
అధ్యక్షులు



చల్లాది పూర్ణచంద్రరావు
ప్రధాన కార్యదర్శి

## వచ్చే నెల 1 నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు తీపి కబురు అందించిన టీడిపి ప్రభుత్వం బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పును ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాదిగా కందిపప్పు పంపిణీని నిలిపివేసింది. దీంతో పేదలు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో ఈనెల 12వతేదీన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా కందిపప్పు ఇవ్వడం లేదన్న విషయం ఆయన దృష్టికి వెళ్లింది. సీఎం ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కదిలారు. రాష్ట్రస్థాయిలో కందిపప్పును కొనుగోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు పంపారు. ఈనెల 20వతేదీ నుంచి రేషన్ షాపులకు బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదారను సరఫరా చేయాల్సి ఉంది.

దీంతో పౌరసరఫరాల శాఖ అధికారులు శనివారం ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లో దించిన చెక్కర, కందిపప్పు నాణ్యతతో పాటు అక్కడికి వచ్చిన ప్యాకెట్లను తూకం వేసి పరిశీలించారు. వచ్చేనెల 1 నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.